


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 31 జనవరి 2026 - పేజీలు 12


# ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4

- ❖ సమాజానికి కొంత తిరిగి ఇచ్చినప్పుడే నిజమైన సంతృప్తి
- ❖ జన్మభూమికి ప్రవాసాంధ్రుల సేవలు స్ఫూర్తిదాయకం
- ❖ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో సంజీవని ప్రాజెక్టు
- ❖ పదేళ్లలో గుంటూరు సహా అమరావతి రూపురేఖలు మారతాయి
- ❖ గుంటూరు జీజీహెచ్ లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ❖ రూ.100 కోట్ల విరాళం సమకూర్చిన గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులకు సీఎం అభినందన





గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ఎంత ఎదిగినా జన్మభూమిని మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంపాదించిన దాంట్లో కొంత సమాజసేవకు వినియోగిస్తే వచ్చే తృప్తి మాటల్లో చెప్పలేనిదని సీఎం అన్నారు. గుంటూరు జీజీహెచ్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కానూరి-జింఖానా మాతా శిశు సంరక్షణ కేంద్ర నిర్మాణం కోసం కాలేజీ పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళాలను సమకూర్చగా... ఎక్విప్మెంట్, ఫర్నిచర్ కోసం రూ. 27 కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... 'సమాజంలో ఇంకా మంచి మిగిలే

"నేను జన్మభూమి కార్యక్రమానికి పిలు పునిచ్చినప్పుడు ఎంతోమంది ప్రవాసాం ధ్రులు తాము పుట్టి పెరిగిన ఊరికి సాయం చేసేందుకు ముందుకొచ్చారు. అవకాశాలు అందిపుచ్చుకుని అంచెలం చెలుగా ఎదిగాం. రహదారులు, ఎయిర్ పోర్టులు, విద్యుత్ రంగంలో వేగవంతమైన అభివృద్ధికి పీ4 మోడల్ సరైందని కేంద్రం భావిస్తోంది. అయితే ధనిక, పేదల మధ్య వ్యత్యాసాలు పెరిగిపోతు న్నాయి. నేను అందుకే పేదల అభ్యున్నతి కోసం పీ4 తీసుకొచ్చాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయి. చదువు అనేది గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలామ్ ఆర్థిక సాయంతోనే అత్యున్నత స్థాయికి ఎదిగారు. పీ4 కార్యక్రమం లక్ష్య సాధనలో 50 శాతం రీచ్ అయ్యాం. 10 లక్షల 42 వేల మందిని లక్షా 2 వేల మంది దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు."

02 పేజీలో



# నేటి నుంచి విజ్ఞాన్స్ బాల మహోత్సవ్

**రాష్ట్రస్థాయిలో చిన్నారులకు మెగా పోటీలు**

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** విజ్ఞాన్స్ యూనివర్సిటీలో చిన్నారుల ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహిస్తున్న రెండో ఎడిషన్ రాష్ట్రస్థాయి బాల మహోత్సవ్ కార్యక్రమం "విజ్ఞాన్ బాల మహోత్సవ్ 2కే26" ను నేటి నుంచి మూడు రోజుల పాటు ఘనంగా

2 లో

# ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

- పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండండి
- కూటమి నాయకుల మధ్య సఖ్యత ముఖ్యం.. కలిసికట్టుగా పని చేయండి
- 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణలో పాల్గొన్న నేతలకు మంత్రి లోకేష్ సూచనలు

02 లో



మంగళగిరి, మేజర్ న్యూస్: ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, ఓటమి నాయకులు కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖాల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. టౌన్, వార్డు, మండల

## ఘనంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



నరసరావుపేట మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ జాన్ సైదా నేతృత్వంలో నూతన జిల్లా కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నరసరావు పేటలో అట్టహాసంగా జరిగింది. ముందుగా నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీగా బయలుదేరి పల్నాడు రోడ్డులోని ఎస్ఎస్ఎన్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార వేదిక వద్దకు చేరుకు న్నారు. పార్టీ జెండాలు, నినాదాలతో సభా ప్రాంగణం ఉత్సాహభరితంగా మారింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, పార్లమెంట్ సభ్యులు

వివరాలు 2 లో

## పల్నాడు జిల్లాలో ముగ్గురు మత్స్య శాఖ

# అధికారులపై వేటు

- గత ప్రభుత్వంలో రూ. 3.75 కోట్ల మేరకు జరిగిన అవినీతిపై విచారణ పూర్తి

08 లో

# ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4

**మొదటి పేజీ తరువాయి**





ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా నలభై, యాభై ఏళ్ల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడినవాళ్లు జన్మభూమిని మర్చిపోతారు. కానీ మీరంతా చదువుకున్న కాలేజీని గుర్తు పెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థ ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్నారు. అందుకు మీ అందర్నీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో పాటు భవిష్యత్ లో దాని నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం గొప్ప విషయం. మనతో పాటు సమాజం కూడా బాగుండాలన్నదే మన సంస్కృతి. ఇప్పటి వరకూ పాఠశాలలకు, ఆస్పత్రులకు, దేవాలయాలకు, సత్రాలకు, ఆట స్థలాలకు ఎంతోమంది దాతలు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చారు. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలు మరే దేశంలోనూ కనిపించవు. అమెరికాలోనైతే 18 ఏళ్లకే పిల్లలు బయటకు వెళ్లి స్వతంత్రంగా జీవిస్తారు. కానీ మనదేశంలో పిల్లలు ఎంత పెద్దవారైనా జీవితాంతం వారిని తల్లిదండ్రులు కనిపెట్టుకునే ఉంటారు. 1995లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మెడిసిన్ చేసిన ఎంతోమంది అమెరికా వెళ్లేవాళ్లు. ఇది చూసి చాలామంది నాతో..బ్రెయిన్ డ్రెయిన్ అవుతోందన్నారు. రాబోయే రోజుల్లో బ్రెయిన్ గెయిన్ అవుతుందని వారికి చెప్పాను అని ముఖ్యమంత్రి అన్నారు.

### దాతృత్వం గొప్పది

'గుంటూరు మెడికల్ కాలేజీలో చదివిన వారిలో 8 మందికి పద్మశ్రీలు రావడం గొప్ప విషయం. మన రాష్ట్రంలో ఆంధ్రా మెడికల్ కాలేజీ తర్వాత ఏర్పాటైన రెండవది గుంటూరు మెడికల్ కాలేజీనే. జీజీహెచ్ లో మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని 2,69,245 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 5 అంతస్తుల్లో ఏర్పాటు చేశారు. మొత్తంగా 600 బెడ్లు ఈ బ్లాకులో ఉన్నాయి. ప్రసూతి విభాగం 300 బెడ్లు, పిడీయాట్రిక్స్ విభాగంలో 200 బెడ్లు, ఇక NICU, SICU, PICU వంటి విభాగాల్లో మిగిలిన బెడ్లు ఉన్నాయి. నిర్మాణం కోసం డాక్టర్ గవిని ఉమాదేవి రూ.22 కోట్లు, నళిని-వెంకట్ తేళ్ల రూ.8 కోట్లు, వాసిరెడ్డి రమాదేవి-కొండ్రగుంట వెంకట్రావు రూ. 4.32 కోట్లు, మొవ్వ వేదవతి-వెంకటేశ్వరరావు రూ. 4.04 కోట్లు, డాక్టర్ తేలికిచర్ల-గుడిమెడ కుటుంబాలు రూ. 3.60 కోట్లు, డాక్టర్ లక్ష్మీ-చౌదరి గంగ రూ.3.40 కోట్లు, బీనా నూతక్కి-గోపాలరావు రూ.3.20 కోట్లు ఇచ్చారు. పూర్వ విద్యార్థులు ఈ బ్లాక్ నిర్మాణంతో పాటు... గతంలో రూ.35 కోట్లను వెచ్చించి ఆడిటోరియం నిర్మించారు తులసీ సీడ్స్ సహా పలువురు దాతలు ముందుకొచ్చారు. గుంటూరు ఎంపీ , కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకూ విరాణాలు సేకరించి పనులు పూర్తి చేస్తున్నారు. నాట్కో కూడా 2017-18లో రూ. 47 కోట్లు , ఈ ఏడాది రూ.18 కోట్లు, క్యాన్సర్ చికిత్సకు రూ. 18 కోట్లు, ఇతరత్రా అవసరాలకు రూ. 12 కోట్లు ఖర్చు చేశారు. అలాగే గుంటూరులో మిలీనియమ్ బ్లాక్ కోసం రూ. 16 కోట్లు, విశాఖ ఏయూ మెడికల్ కాలేజీ బ్లాక్ నిర్మాణం కోసం రూ. 60 కోట్లు, కాకినాడ ఆస్పత్రికి రూ. 40 కోట్లు, కర్నూలు మెడికల్ కాలేజీకి రూ, 20 కోట్లు ఖర్చు చేయడం అభినందనీయం.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మేటి నగరంగా అమరావతి

అమరావతి నూతన గ్రీన్ ఫీల్డ్ నగరంగా అవతరిస్తోందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సర్వేలో స్పష్టం చేసింది. ప్రధాని మోదీ నాయకత్వంలో 2038 నాటికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం తయారవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో మనం ముందుకెళ్తున్నాం. రాజధానికి అంత భూమి ఎందుకు, 100 ఎకరాల్లో సచివాలయం కట్టేస్తే చాలని ఎంతోమంది అన్నారు. కానీ జాతికి గుర్తింపు లభించాలన్నా, అన్ని ప్రాంతాలతో సమానంగా మనం ఉండాలన్నా అభివృద్ధి చెందాలి. కర్ణాటక రాష్ట్రానికి బెంగుళూరు, తమిళనాడుకు చెన్నై , తెలంగాణకు హైదరాబాద్ నగరాలున్నాయి. మనం అమరావతిని చిన్న నగరంగా వదిలేస్తే ఆర్థిక వ్యవస్థలో వెనకబడతాం. అందుకే హైదరాబాద్ కంటే మెరుగైన నగరం కట్టాలని నిర్ణయించాం. ఈ 30 ఏళ్లలో ప్రపంచంలో ఎంతో అభివృద్ధి జరిగింది. టెక్నాలజీలో పెను మార్పులు వచ్చాయి. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంది... మరి ఇండియాలో ఏముందని అడిగే వారికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఉందన్నదే మన సమాధానం. ఆనాడు సైబరాబాద్ నిర్మించాం. నేడు క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు ఇళ్లలో కరెంటే ఉండేది కాదు ఇప్పుడు ఇంటిపైనే కరెంటు తయారు చేసుకుంటున్నాం. 1999లో నాటి అసెంబ్లీలో కరెంటు గురించే గంటల కొద్దీ చర్చలు జరిగేవి. అప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. విద్యుత్



రంగంలో మన దేశం నెంబర్ వన్ గా ఉండటం గర్వకారణం. అమెరికాలో కూడా నాలుగు గ్రిడ్ లు ఉండగా... ప్రపంచంలో సింగిల్ పవర్ గ్రిడ్ ఉండే ఏకైక దేశం మనదే. సోలార్ విండ్ పంపుడ్ స్టోరేజీకి శ్రీకారం చుడుతున్నాం. ఇంకో పదేళ్లలో గుంటూరు సహా అమరావతి ప్రాంత రూపురేఖలు ఎలా మారతాయో మీరే చూస్తారు. గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వస్తుంది. రెన్యువబుల్ ఎనర్జీ ఉంటుంది. పొల్యూషన్ మాటే వినపడదు. 1995లో ఐటీని , 2000లో బయో టెక్నాలజీని ప్రమోట్ చేశాము. ఆనాడు జినోమ్ వ్యాలీకి భూములిచ్చి ప్రోత్సహించగా ఆ తర్వాత కాలంలో భారత్ బయోటెక్ కొవిడ్ వ్యాక్సిన్ అక్కడి నుంచే తయారు చేసిందని సీఎం అన్నారు.

### రాష్ట్రమంతటా సంజీవని

టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చి నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించే లక్ష్యంతో సంజీవని ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసేలా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టు అయింది. త్వరలో రాష్ట్రమంతటా విస్తరించి రోల్ మోడల్ గా మారుస్తాం. కుప్పంలో 70 వేల మందికి క్లినికల్ టెస్టులు చేశాం. 2026లో డిజిటల్ హెల్త్ రికార్డులు చేయడమే కాకుండా 72 లక్షలమంది రోగుల డేటా తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తున్నాం. నేడు కార్పొరేట్ ఆస్పత్రులు ఫైవ్ స్టార్ హోటళ్లను మించిపోతున్నాయి. రోగి చికిత్స ఖర్చు కంటే రూమ్ ఖర్చే ఎక్కువవుతోంది . త్వరలో ఎయిర్ అంబులెన్స్ లు వస్తున్నాయి. 2026లో డ్రోన్ అంబులెన్స్ తీసుకురావాలని అనుకుంటున్నాం. ప్రవాసాంధ్రులు అమెరికా నుంచి వర్చువల్ గా లేక ఇక్కడికి వచ్చినప్పుడు కానీ పేషెంట్లకు ట్రీట్ మెంట్ చేసి, మెరుగైన వైద్య సేవలకు తగిన సూచనలు చేయాలని సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్ సహా పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

**మొదటి పేజీ తరువాయి**

స్థాయి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కోసం నిర్వహించిన 11వ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖల మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఆయన విస్తృతంగా మాట్లాడారు. పార్టీ క్యాడర్ సమన్వయంతో పాటు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాల్సిన అవసరం ఉందని లోకేష్ స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు.

### కూటమి నాయకుల మధ్య సఖ్యత ముఖ్యం

కూటమి నాయకుల మధ్య సఖ్యత అత్యంత ముఖ్యమని లోకేష్ తెలిపారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా, కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకుని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు అలగడం తగదని, ప్రతి ఒక్కరి కష్టాన్ని పార్టీ తప్పకుండా గుర్తిస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం అని, కుటుంబంలో సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకుంటే పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.

### తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టండి

గత వైసీపీ ప్రభుత్వం కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి, టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా వ్యవహరించిందని లోకేష్ తీవ్ర విమర్శలు చేశారు. చేయకూడని పాపాలు చేసి, ఇప్పుడు కూడా తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వైసీపీ దుష్ప్రచారాలతో నిండిపోయిందని,తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టండంతో పాటు ఆ వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత తెలుగుదేశం కార్యకర్తలదేనని ఆయన స్పష్టం చేశారు.పార్టీ కోసం ప్రతి కార్యకర్త చేస్తున్న సేవలు, కష్టాలను మై టీడీపీ యాప్ ద్వారా పార్టీకి తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లో మై టీడీపీ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ తరగతులు పార్టీని మరింత బలోపేతం చేయడంలో కీలకంగా మారతాయని లోకేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఘనంగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం





**మొదటి పేజీ తరువాయి**

లావు శ్రీకృష్ణ దేవరాయలు పాల్గొన్నారు. పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు చిలకలూరిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పత్తి పాటి పుల్లారావు నూతన కార్యవర్గ సభ్యులు చే ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లా అధ్యక్షు లుగా షేక్ జాన్ సైదా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నల్లపాటి రామచంద్ర ప్రసాద్ తో పాటు మరో 40 మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భం గా జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాలంటే నూతన కార్యవర్గ సభ్యులు సమిష్టిగా పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుండాలని సూచించారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ పాలు లేకుండానే నెయ్యి తయారు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందని తీవ్ర విమర్శలు చేశారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని సైతం కల్తీ నెయ్యితో మోసం చేసిన దుర్మార్గమైన పాలన గత ఐదేళ్లలో కొనసాగిందన్నారు. ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ పార్టీలో పదవుల కోసం కాకుండా ప్రజల కోసం కష్టపడి పనిచేస్తే పార్టీనే పిలిచి పదవులు కట్టబెడుతుందని అన్నారు. ప్రతి కార్యకర్త కృషిని రాష్ట్రస్థాయిలో నాయకత్వం గమనిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చీరాల ఎమ్మెల్యే మాలకొండయ్య, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లపాటి రామచంద్ర ప్రసాద్, జిల్లా, నియోజకవర్గ స్థాయి నేతలు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుంచి

# విజ్ఞాన్స్ బాల మహోత్సవ్

**మొదటి పేజీ తరువాయి**

నిర్వహించనున్నట్లు వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ శుక్రవారం తెలిపారు. నేడు జరగబోయే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా (ఐఏఎస్), విశాఖపట్నంలోని వాల్తేరు డివిజన్ ఆఫ్ ఈస్ట్ కోస్ట్ రైల్వే డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్ భవ్య వట్టికూటి (ఐఆర్ఎంఎస్) హాజరుకానున్నారని వెల్లడించారు. అదే విధంగా ఫిబ్రవరి 2న జరిగే ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లవరపు సూర్యతేజ (ఐఆర్ఎంఎస్) హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారికి సరైన వేదిక కల్పించడమే ఈ బాల మహోత్సవ్ ప్రధాన లక్ష్యమన్నారు.

### 50కు పైగా ఈవెంట్లు క్రీడలు, కళలు, సాహిత్యం, సాంస్కృతిక పోటీలు

జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించనున్న ఈ బాల మహోత్సవ్‌లో జూనియర్స్ విభాగం (అండర్14 : 5వ తరగతి నుంచి 7వ తరగతి వరకు), సీనియర్స్ విభాగం (అండర్17 : 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు) విద్యార్థుల కోసం మొత్తం 50కు పైగా పోటీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉష్ణ మండల వ్యాధులు పట్ల అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా మలేరియా అధికారి మురళీకృష్ణ సుబ్బరాయణం




**తెనాలి, మేజర్ న్యూస్ :** ఉష్ణ మండల వ్యాధులైన చికెన్ గునియా డెంగ్యూ బోదకాలు క్షయ లెప్రసీ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా మలేరియా అధికారి తలాట మురళీకృష్ణ సుబ్బరాయణం తెలిపారు. స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలోని సహాయ మలేరియా అధికారి వారి కార్యాలయంలో ఉష్ణ మండల వ్యాధుల దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటుచేసిన ఉష్ణ మండల వ్యాధుల అవగాహన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీకంఠ ఉమాకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టర్ షేక్ఇమ్రాన్ భాష, సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకరరెడ్డి, పట్టణ యుఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ రవికుమార్, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ తదితరులు పాల్గొని ముందుగా ఉష్ణ మండల వ్యాధుల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం మాట్లాడుతూ ప్రజలు ఉష్ణ మండల ప్రాంతాల్లో ఉండే వ్యాధులైన డెంగ్యూ, చికున్ గున్యా, బోదకాలు, క్షయ, లెప్రసీ, వ్యాధి తదితర వ్యాధులపై అవగాహన అవసరం అన్నారు. తద్వారా వ్యాధులకు గురికాకుండా చూసుకొనవచ్చునని తెలిపారు. నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ షేక్ ఇమ్రాన్ బాషా, మాట్లాడుతూ వ్యాధులపట్ల ప్రజలు అవగాహన కలిగించుకొనుట ద్వారా వారు అంగవైకల్యానికి లేదా మరణానికి గురికాకుండా ఉండటమే కాక ఇతరులను కూడా వ్యాధుల బారిన పడకుండా రక్షించవచ్చునని తెలిపారు. సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఫైలేరియా రహిత భారతదేశాన్ని రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ గుద్దంటి రవికుమార్ మాట్లాడుతూ బోదకాలు నివారణకు ప్రతి బుధవారం పాత ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణములోని బోదకాలు విభాగము నందు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారులు పున్నారెడ్డి, ఫైలేరియా సిబ్బంది, మలేరియా సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, నందుల పేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వార్డ్ హెల్త్ సెక్రటరీస్, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, బోదకాలు వ్యాధిగ్రస్తులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా మలేరియా అధికారి మురళీకృష్ణ బోదకాలుతో బాధపడుతున్న వారికి స్వయం సంరక్షణ కిట్లను, మందులను ఉచితంగా పంపిణీ చేశారు.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఘోర అపచారాలు

## - నేడు వైసీపీ ఆధ్వర్యంలో పరిహార పూజలు

**తాడికొండ మేజర్ న్యూస్:** కూటమి నాయకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీరు ఇరువురు కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి లడ్డుపై అసత్య ప్రచారాలు చేసి హిందువుల మనోభావాలు దెబ్బ తీయటం వలన ఘోర అపచారం జరిగిందని, ఆ కలియుగ దేవుడు వెంకటేశ్వర స్వామియే వారికి మంచి బుద్ధులు తీసుకురావాలని కోరుతూ నేడు తాడికొండ నియోజకవర్గంలోని పలు దేవాలయాల నందు పరిహార పూజలు నిర్వహిస్తామని తాడికొండ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్, గుంటూరు నగర డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు) తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అసత్య ప్రచారాలతో వెంకటేశ్వర స్వామి లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని అసత్య ప్రచారంతో హిందువులు మనోభావాలు కూటమి ప్రభుత్వం దెబ్బతీసిందని, నేడు సిబిఐ,సిఐడి, వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు లడ్డూలో ఎటువంటి కల్తీ జరగలేదని నివేదిక ఇవ్వడంతో కూటమి నాయకులకు సద్బుద్ధి, శిక్షలు ఆ దేవుడే ఇవ్వాలని కోరుతూ నేడు పూజలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త, నాయకులు, పాల్గొని దేవాలయాల నందు పూజలు నిర్వహించాలని ఆయన కోరారు.

# మహాత్మా గాంధీ పై బిజెపి కుట్రలు మనలేవు




**పొన్నూరు, మేజర్ న్యూస్:** జాతిపిత సత్యం, అహింసలతో ప్రపంచాన్ని గెలిచిన మహాత్మా గాంధీ భావజాలాన్ని ప్రజల నుండి దూరం చేయటం ఎవరితరం కాదని, మహాత్ముని పై బిజెపి-ఆర్.ఎస్.ఎస్ కుట్రలు ఎక్కువరోజులు మనలేవని పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే దిలీప్ అన్నారు. మహాత్మా గాంధీ హత్యకు గురైన అమరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మహాత్ముని చిత్రపటానికి నివాళులు అర్పించిన దిలీప్ స్పందిస్తూ - మహాత్మా గాంధీ భావజాలాన్ని ప్రజలనుండి దూరం చేయటానికి బిజెపి, ఎన్డీయే కూటమి లోని పార్టీల తోపాటుగా, బిజెపి మాతృ సంస్థ ఆర్.ఎస్.ఎస్ వివిధ మత, కుల సంఘాలు వాటి అనుబంధ పార్టీలు చేస్తున్న ప్రయత్నాలు ఫలించవని అన్నారు. గాంధీ జీవితం పర్యంతం ఆచరించిన సత్యం-అహింస సిద్ధాంతాలకు మరణం ఉండదని, ఈ జగత్తుపై మానవ మనుగడ సాగినంతవరకు మహాత్ముని ఆదర్శాలు సజీవంగా ఉంటాయని, బిజెపి, ఇతర మతతత్వ పార్టీలు కాలానుగుణంగా మారుతూ ఉంటాయని అన్నారు. మహాత్ముని పై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చట్టాలు తీసుకురావాలని దిలీప్ కోరారు.

## పిబ్రవరి 3న భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం

# 20వ వార్షికోత్సవ మహోత్సవం

## జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాతూరి నాగభూషణం




**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి లోని భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం 20వ వార్షికోత్సవ మహోత్సవం ఫిబ్రవరి 3వ తేదీ మంగళవారం ఘనంగా నిర్వహించనునట్లు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, ఆలయ కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం తెలిపారు. శుక్రవారం ఆలయం ఆవరణలోని కళ్యాణమండపంలో జరిగిన కార్యక్రమంలో వార్షికోత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాతూరి నాగభూషణం మాట్లాడుతూ... మన సంస్కృతి, సంప్రదాయాలే భావితరాలకు ఇచ్చే వారసత్వ సంపద అన్నారు. గత 20 సంవత్సరాలుగా పెదవడ్లపూడిలోని శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరం వార్షికోత్సవ వేడుకలు దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి మూడో తేదీ మంగళవారం భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా 20వ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం 5:15 గంటలకు బాబా వారికి కాగడ హారతి, 6 గంటలకు పాలాభిషేకం, 8 గంటలకు బాబా వారికి అన్నాభిషేకం, ఉదయం 9 గంటల నుండి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా సినీ సంగీత గాయనీ, గాయకుల చే సంగీత విభావరి, ప్రముఖ కళాకారులచే హాస్యవల్లరి, డూప్ స్టార్స్, టాకింగ్ డాల్, మిమిక్రీ తో పాటు ఇంకా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 8 గంటల నుండి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని, కావున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కాగలరని పాతూరి నాగభూషణం కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టి బొమ్మ వెంకటేశ్వరరావు, శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు తులిమిలి రామకృష్ణ, రాష్ట్ర పద్మశాలియ సంఘం అధ్యక్షులు జగ్గారపు శ్రీనివాసరావు, పట్టణ బీజేపీ అధ్యక్షులు మునగాల నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు అన్నే శేషారావు, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కుష్టువ్యాధి నిర్మూలన పక్షోత్సవాలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి నిర్మూలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం జాతీయ కుష్టు నిర్మూలన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ తెలిపారు. కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక నందులపేట అర్బన్ హెల్త్ సెంటర్ లో లెప్రా సొసైటీ వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బరాయణం, సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ రాధిక, లెప్రా సంస్థ అసోసియేట్ ఏవి భాష తదితరులు కుష్టు వ్యాధి నిర్మూలన పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లామలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బారాయణం మాట్లాడుతూ కుష్టు వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అప్పుడే దానిని నివారించగలమని అన్నారు. లెప్రా సంస్థ ప్రాజెక్టు అసోసియేట్ ఏవి భాష మాట్లాడుతూ స్పర్శ లేని మచ్చలుంటే వెంటనే ఆరోగ్య కేంద్రంలో సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైకోబాక్టీరియం లేప్రే అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని సరైన కాలంలో చికిత్స చేసుకుంటే దీనిని కూడా పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర్ రెడ్డి, నందుల పేట వైద్యాధికారి షేక్ ఇమ్రాన్ భాష, పట్టణ యుఎల్ బి ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి, ఎస్ హెచ్ ఐ జి రవికుమార్, సూద శివగణేష్, డిపిఎమ్ఓ లేప్రా సొసైటీ సాతిరి రమణయ్య ,ఆశా కార్యకర్తలు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# గురజాల ఆర్డీవో కార్యాలయం నందు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సమీక్ష

**గురజాల మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, గురజాల ఆర్డీవో కార్యాలయం నందు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గురజాల నియోజకవర్గంలోని వివిధ శైవ క్షేత్రాల నందు చేయనున్న ఏర్పాట్లు మరియు భద్రతా ఏర్పాట్ల గురించి గురజాల ఆర్డీవో డీఎస్పీ, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, డీఎస్పీ జగదీష్ డి.ఎల్.డి.వో గబ్రూ నాయక్, అన్ని మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీసు అధికారులు, అన్ని విభాగాలకు చెందిన అధికారులు, కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది.

# ప్రిన్సిపాల్ టి.జె.చంద్రశేఖర్‌ను సన్మానించిన తెదేపా నాయకులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** ఉత్తమ సేవ అవార్డు గ్రహీత, పల్నాడు జిల్లా దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి జె చంద్రశేఖర్ ను తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం నారాయణపురం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమసేవా అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ టి జె చంద్రశేఖర్ ను దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా వచ్చిన నాటి నుండి చంద్రశేఖర్ కళాశాల ను అభివృద్ధి చేయటం లో అనేక కార్యక్రమాలు చేపట్టారని, అంతేకాకుండా విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అభివృద్ధి కమిటీ తో కలిసి విద్యార్థులను ప్రోత్సహించారన్నారు. అందరివాడు గా ఉంటూ కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ కు ఉత్తమ సేవ అవార్డు రావడం సముచితమని తోట పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం సీనియర్ నాయకులు నర్రా పుల్లయ్య, వేముల తిరుమల కుమార్, తెదేపా నాయకులు,సరస్వతీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కోట సాయన్న, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ,టంటం శ్రీనివాసరావు, రఫీ, ధర్మవరపు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. ఎంతో అభిమానం తో తను ను సన్మానించిన నాయకులకు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

## నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అభివృద్ధి పనుల్లో విభాగాల మధ్య సమన్వయం ఉండాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆయా పనులు నిర్దేశిత గడువు ప్రకారం నిబంధనల మేరకు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. శుక్రవారం లక్ష్మీపురం, కృష్ణ నగర్, బృందావన్ గార్డెన్స్ లోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, రోడ్ విస్తరణ పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై విభాగాధిపతులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రదానంగా రోడ్ల విస్తరణ పనులను వేగంగా చేపట్టకుంటే ప్రజలు ఇబ్బందులు పడతారని, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయంతో ఉండాలన్నారు. బృందావన్ గార్డెన్స్ మెయిన్ రోడ్ విస్తరణ పనులపై అసంపూర్తిగా వివరాలు అందించిన ఏఈ, డిఈఈలపై అసహనం వ్యక్తం చేస్తూ, పనులను నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. మెయిన్ రోడ్ కావడం వలన డ్రైనేజి రోడ్ మీదకు రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, విస్తరణకు అంగీకారం తెలిపిన, భవనాలు తొలగించిన ప్రాంతాల్లో డ్రైన్ నిర్మాణ పనులు తక్షణం చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతపై పలు ప్రాంతాల్లో ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని తామే నేరుగా తనిఖీ చేస్తామని, నాణ్యత లోపాలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విస్తరణ పనులను నిర్దేశిత మాస్టర్ ప్లాన్ మేరకు చేపట్టాలని, ఇంకా ఎవరైనా ఒప్పుకోని వారు ఉంటే వారికి అవగాహన కల్గించి ఆమోదం తీసుకోవాలని సిటి ప్లానర్ ని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య పనులపై మాట్లాడుతూ ప్రజారోగ్య విభాగ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు తప్పనిసరిగా పిన్ పాయింట్ ప్రోగ్రాం ప్రకారం పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే ప్రతి ఒక్క ఉద్యోగి సమగ్ర వివరాలు తెలుసుకొని ఉండాలని సూచించారు. పర్యటనలో సిపి రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్ మానం పద్మశ్రీ, ప్రజారోగ్య, ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



## వైసీపీ పాలనలో అధ్వాన్న స్థితిలో గ్రామాలు

**తాడికొండ మేజర్ న్యూస్:** గత వైసిపి పాలనలో గ్రామాలు అధ్వాన్న స్థితిలో ఉండి ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారని తాడికొండ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం తాడికొండ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు 55 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సైడ్ కాలువలు,సిసి రోడ్లను శంకుస్థాపన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గ్రామాలలోకి రావాలంటేనే నాయకులు మాకే చాలా ఇబ్బందికరంగా ఉండేదని, నేడు సామాన్య పౌరుడు కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా బ్రతుకుతున్నాడు అంటే అది కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మౌలిక సదుపాయాల కల్పన అని ఆయన తెలియజేశారు. రాజధాని గ్రామాలలో మౌలిక సదుపాయాలైన సైడు కాలువలు, సిమెంటు రోడ్లు, మంచినీటి సౌకర్యం వంటివి ఏర్పాటు చేయటంలో కూటమి ప్రభుత్వం ముందర ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే సమతా వాణి, పలువురు ప్రభుత్వ ఉద్యోగులు తెలుగుదేశం పార్టీ నాయకులు మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ ధనలక్ష్మి కృష్ణారావు, నాయకులు కోటేశ్వరరావు హనుమంతరావు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## శ్రీవారి కల్యాణం కార్యక్రమంలో జన చైతన్య ప్రాపర్టీస్ అధినేత మాదల చైతన్య

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 'మరో తిరుపతి'గా ప్రసిద్ధిగాంచిన గోరంట్ల శ్రీ వేంకటేశ్వరస్వామివారి దివ్యక్షేత్రంలో (పెద్ద గుడి) బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం నిర్వహించిన శ్రీవారి కల్యాణం కార్యక్రమంలో జన చైతన్య ప్రాపర్టీస్ అధినేత మాదల చైతన్య పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు మాదల చైతన్యకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాదల చైతన్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా మాదల చైతన్య మాట్లాడుతూ తిరుమల దివ్య క్షేత్రంలో భక్తజన కోటి మధ్య స్వామివారు ఏ విధంగా స్థిర నివాసం ఉంటారో, అదే విధంగా గుంటూరు నగరంలో పేరుగాంచిన గోరంట్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం సైతం శ్రీవారు భక్తులకు దర్శనమిస్తున్నారనడంలో సందేహం లేదన్నారు. స్వామి వారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ముఖ్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై ఆ కలియుగ దైవం ఆశీస్సులు ఉండాలని ఆయన కోరారు.

## శ్రీవారికి అమ్మవారికి భీష్మ ఏకాదశి సందర్భంగా లక్ష తులసి దళాల అర్చన

**వినుకొండ మేజర్ న్యూస్:** వినకొండ పట్నంలో ఏం చేసి ఉన్న శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సేవా సమితి ట్రస్ట్ నందు భీష్మ ఏకాదశి సందర్భంగా స్వామివారికి లక్ష తులసీదళాలతో పూజా కార్యక్రమం అనంతరము విష్ణు సహస్రనామ పారాయణం అర్చకులు శ్రావణ కుమార ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శ్రీ రెడ్డి బంగారయ్య సెక్రెటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు ట్రెజరర్ కాళ్ల రామ కోటేశ్వరరావు ఆలయ కమిటీసభ్యులు గుడిపాటి కోటేశ్వరరావు మాదాల అనీలు గుడిపాటి బాలసుబ్రమణ్యం సన్నిశెట్టి లక్ష్మీనారాయణ అన్నా వీరబ్రహ్మం అన్నా చిన్న సుబ్బారావు మోటమర్రి నాగేశ్వరరావు జీవి మాధవరావు మోటమర్రి నరసింహారావు కూరపాటి అప్పిరెడ్డి చితిరాల పుల్లారావు ఆలయ సిబ్బంది భక్తులు సేవాదలు అందరూ పాల్గొన్నారు.





## అనలైటికల్ మెథడ్స్ ఇన్ ఫార్మాసుటికల్ అనాలసిస్‌పై వర్క్ షాప్

**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక హిందూ ఫార్మసీ కళాశాలలో ఫార్మాసుటికల్ అనాలసిస్ విభాగం వారి ఆధ్వర్యంలో ఈ నెల 29, 30 తేదీలలో అనలైటికల్ మెథడ్స్ ఇన్ ఫార్మాసుటికల్ అనాలిసిస్ పై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మాసుటికల్ అనాలసిస్ విభాగాధిపతి డాక్టర్ పి. నాగరాజు మాట్లాడుతూ హిందూ ఫార్మసీ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ఫార్మసీ డిప్లొమా విద్యార్థులకు ఈ వర్క్ షాప్ శిక్షణ మరియు ఉపాధి అవకాశాల గురించి వివరించారు. అనంతరం విభాగం లోని అధ్యాపక బృందం ప్రస్తుతం ఫార్మాసుటికల్ అనాలసిస్ లో ఎక్కువగా ఉపయోగించే అధునాతన పద్దతులపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ప్రత్యూష, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ సేవారత్న పురస్కారం అందుకున్న ఉమా శంకర్



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా తిరుపతి కేంద్రంగా సేవా కార్యక్రమాలకు నిలయమైన శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి పట్టణంలో శుక్రవారం మహతి ఆడిటోరియంనందు జాతీయ ఉత్తమ సేవా రత్న పురస్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి పట్టణానికి చెందిన పలువురు మేధావులు ఆధ్యాత్మిక వేత్తలు సేవా తత్పరులు పురపాలక శాఖ జనసేన పార్టీ తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు అధికారులుముఖ్య అతిథులుగా పాల్గొని ఇందులో భాగంగా గుంటూరుజిల్లా పొన్నూరు పట్నానికి చెందిన మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్‌కి చిలకపాటి సింహాద్రికి శ్రీపతి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నరసింహులు ముఖ్య అతిథుల చేతులమీదుగా శాలువాతో షీల్డ్ ప్రశంసా పత్రాన్ని అందజేసి అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ గత 10సంవత్సరాలుగా సంస్థ వారు నిస్వార్థంగా నిరుపేద ప్రజలకు సేవలు అందిస్తూ.. ఘనంగా సేవలందిస్తూ ఎంతోమంది రక్తదాతలు అన్నదాతలు మా టీం సభ్యులకు మమ్ము కన్నా తల్లిదండ్రులకు ఈ అవార్డు అంకితం మేము ఈరోజు ఇలా పలు గుర్తింపులు పొందుతున్నాము అంటే అది దాతల సహకారమే అన్నారు.



## సీఎం చంద్రబాబును స్వాగతం పలికిన నగర్ కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జీజీహెచ్ లో జజింఖానా మాతా, శిశు ఆరోగ్య కేంద్ర ప్రారంభానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి హెలిప్యాడ్ వద్ద శుక్రవారం నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్వాగతం పలికారు.

## సీఎం ని కలిసి స్వాగతం పలికిన మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని గుంటూరు జనరల్ హాస్పిటల్ నందు నూతనంగా నిర్మించిన డాక్టర్ కానూరి జింఖానా మదర్ & చైల్డ్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి శుక్రవారం గుంటూరు నగరానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లోని హెలిపాడ్ వద్ద నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**మంగళగిరి మేజర్ న్యూస్:** మంగళగిరి – తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధి పెదవడ్లపూడికి చెందిన అనారోగ్య బాధితురాలు జొన్నకూటి ధనమ్మకు మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ. 1,50,404/- విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్వోసీ) మంజూరు చేశారు. శుక్రవారం టిడిపి నాయకులు ధనమ్మ కుటుంబ సభ్యులకు ఈ మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి పెద్ద అండగా నిలుస్తోందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రభుత్వం తరఫున ఆర్థిక భరోసా కల్పించడం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మాదల రమేష్ బాబు, పిడుగు రవి, కట్టా శ్రీను, షేక్ భాషా, కొండపల్లి కిషోర్, ఖాసీం, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ వెల్నెస్ సెంటర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలి



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** మెజారిటీ ప్రజల ఆమోదం లేకుండా ఫోర్జరీ సంతకాలతో పంచాయితీ తీర్మానాన్ని ఆమోదింపజేసిన చిలుమూరు కార్యదర్శి, సంతకాలు చేసిన సర్పంచ్ , ఎంపీటీసీ అశీడ్ వారి అనుయాయిలపై తగిన విచారణ జరిపి శాఖాపరమైన క్రమశిక్షణా చర్యలు అశీడ్ చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఆదిజబావ కన్వెన్షన్ హాల్ నిర్మాణానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిన స్థలంలో అక్రమంగా చేపడుతున్న హెల్త్ వెల్నెస్ సెంటర్ ( ఆరోగ్య కేంద్రం ) నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలనీ కోరుతూ గుంటూరు జిల్లా పంచాయితీ అధికారి కి, ఇన్చార్జి గుంటూరు జిల్లా అశీడ్ వైద్య ఆరోగ్య అధికారి కి వినతి పత్రాలు అందజేశామని, గుంటూరు జిల్లా కలెక్టర్ ( టపాల సెక్షన్) నందు అర్జీ ను అందజేశామని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్ న్యాయవాది నాగరాజు మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల వంశీ, కోడూరు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా నాయకులను సన్మానించిన కళాశాల అధ్యాపకులు



తెదేపా నాయకులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది.

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన తోట వెంకటేశ్వర్లు, దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నడికుడి కి చెందిన నర్రా పుల్లయ్య లను కళాశాల ప్రిన్సిపాల్ టి జె చంద్రశేఖర్, అధ్యాపకులు, సిబ్బంది కలిసి దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కళాశాల అభివృద్ధి తో పాటు ఏదైనా సమస్యలుంటే వెంటనే స్పందించి తమకు ఎంతో సహకారం అందిస్తున్నారని ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు శ్రీనివాసరావు, మహిళ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రిన్సిపాల్ టి జె చంద్రశేఖర్ ను సన్మానించిన తెదేపా నాయకులు



ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** ఉత్తమ సేవ అవార్డు గ్రహీత, పల్నాడు జిల్లా దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి జె చంద్రశేఖర్ ను తెలుగుదేశం నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం నారాయణపురం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమసేవా అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్ టి జె చంద్రశేఖర్ ను దుశ్శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా వచ్చిన నాటి నుండి చంద్రశేఖర్ కళాశాల ను అభివృద్ధి చేయటం లో అనేక కార్యక్రమాలు చేపట్టారని, అంతేకాకుండా విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు అభివృద్ధి కమిటీ తో కలిసి విద్యార్థులను ప్రోత్సహించారన్నారు. అందరివాడు గా ఉంటూ కళాశాల అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ కు ఉత్తమ సేవ అవార్డు రావడం సముచితమని తోట పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం సీనియర్ నాయకులు నర్రా పుల్లయ్య, వేముల తిరుమల కుమార్, తెదేపా నాయకులు, సరస్వతీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కోట సాయన్న, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ తెలనాకుల సత్యనారాయణ, టంటం శ్రీనివాసరావు, రఫీ, ధర్మవరపు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. ఎంతో అభిమానం తో తను ను సన్మానించిన నాయకులకు ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్.వి.ఆర్ లో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి




**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** సత్యం, అహింస మార్గంలో నడిచి ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహామనిషి మహాత్మా గాంధీ అని, నేటి యువత గాంధీజీ చూపిన బాటలో నడిచి దేశాభివృద్ధిలో క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల యెన్.ఎస్.ఎస్ యూనిట్స్ ఆద్వర్యంలో, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్రం కోసం అలుపెరగని పోరాటం చేసి, అహింసనే ఆయుధంగా మలిచిన జాతిపిత మహాత్మా గాంధీ త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకొని, ఆయన ఆశయాలను కొనసాగించాలని కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ అండ్ ఆర్ & డీ డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల యెన్.ఎస్.ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్స్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : ప్రభుత్వ చీఫ్ విప్ జీవి

**వినుకొండ మేజర్ న్యూస్:** ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ ప్రజలకు సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజా సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గ ప్రజల కోసం చీఫ్ విప్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కు ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది. నియోజకవర్గం నలుమూలల నుండి ప్రజలు ప్రజా దర్బార్ కు హాజరై వారి సమస్యలను చీఫ్ విప్ జీవి ఆంజనేయులుకు విన్నవించుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను అధికారులతో చర్చించి పరిష్కార మార్గం చూపుతానని చీఫ్ విప్ జీవి పేర్కొన్నారు. 33 అర్జీలు వచ్చాయి



వినుకొండ పట్టణముతోపాటు గ్రామాల్లో పింఛన్లు, సైడ్ డ్రైన్స్, సిసి రోడ్స్, భూసమస్యలు, తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వివిధ వర్గాల ప్రజలు విన్నవించారు. ఫిర్యాదులను పరిశీలించిన చీఫ్ విప్ జీవి ఆంజనేయులు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి పాలనలో ప్రజలందరికీ సమన్యాయం జరుగుతుందని వివరించారు. సంక్షేమం అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తూ ప్రజా ప్రభుత్వం గా ప్రజల మన్ననలు పొందిందన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన మహనీయులు సుబ్బారావు




**కొల్లిపర, మేజర్ న్యూస్ :** సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ బత్తుల సుబ్బారావు కార్మిక కర్షకుల కోసం కడవరకు కమ్యూనిస్టుగా నిలచిన ధన్యజీవి అని సిపిఎం తెనాలి రూరల్ కార్యదర్శి ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. కొల్లిపరకు చెందిన బత్తుల సుబ్బారావుకు భార్య ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు కలరు. గురువారం రాత్రి ఆయన మరణించారు. ఆయన అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించిన సందర్భంలో పార్టీ నాయకులు ఇతరులు ఆయనకు నివాళులర్పించారు. శివసాంబిరెడి మాట్లాడుతూ 95 సంవత్సరాల వయసులో కూడా పార్టీ ప్రజా సంఘాల కోసం ఆయన అంకితభావంతో నిబద్ధత పనిచేయటం అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. బాపట్ల జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బొనిగల ఆగస్టీన్ మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల కోసం కూలి రేట్లు పెంపుదల కోసం దీర్ఘకాలంగా ఆయన కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. సిపిఎం కొల్లిపర మండల కార్యదర్శి కోట చంద్రశేఖర రావు జిలుగు ముక్కంటి పిల్లి విజయ భాస్కర్ వైసిపి నాయకులు పిల్లి గంగాధర్ మండ్రు రాజు గ్యార ప్రసాదు గుది బండి జితేంద్ర రెడ్డి తదితరులు పాల్గొని నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వల్లి మాట్లాడుతూ అంగన్వాడీ ఆశ పంచాయతీ కార్మికులు మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యల పై ఆందోళన చేసిన సందర్భంగా ఆయన మద్దతు ఇచ్చేవారు అని అన్నారు.

## యూటీఎఫ్ పాకెట్ బుక్ ను ఆవిష్కరించిన ఎంఇఓ



యూటీఎఫ్ పాకెట్ బుక్ ఆవిష్కరించిన ఎంఇఓ, నాయకులు.

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) 2026 సంవత్సర పాకెట్ బుక్ ను పల్నాడు జిల్లా దాచేపల్లి ఎంఇఓ కార్యాలయం వద్ద శుక్రవారం దాచేపల్లి ఎంఇఓ 2 పినాకపాణి ఆవిష్కరించారు. ప్రతి ఏటా యూటీఎఫ్ క్యాలెండర్ తో పాటు మండలానికి సంబంధించి పూర్తి సమాచారం తో పాకెట్ బుక్ ను రూపొందించడం అనవాయితీ, దానిలో భాగంగా 2026 పాకెట్ బుక్ ను రూపొందించి ఎంఇఓ తో అవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమం లో ఎంఇఓ తో పాటు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు, సీనియర్ సభ్యులు నాగెండ్ల యేషయ్య, మోజెస్, మస్తాన్ వలీ, వాసుదేవరావు, మండల కార్యవర్గ సభ్యులు తగరం ఆనంద్ కుమార్, పప్పుల రాజారావు, నాగుల్ మీరా, మహిళ కార్యవర్గ సభ్యులు సుబ్బలక్ష్మి, వెంకట రమణ, స్వరూప దేవి, యామిని దేవి, సరిత, గుండా శ్రీనివాసరావు, స్కాలర్స్ స్కూల్ ప్రిన్సిపాల్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాకెట్ బుక్ కు సహకరించిన విజయ్ డెంటల్ క్లీనిక్ డాక్టర్ మైలా విజయ్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ రంజిత రెడ్డి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత నాగెండ్ల యేషయ్య లను యూటీఎఫ్ సభ్యులు అభినందించారు.

# శ్రీవారి లడ్డులో కల్తీ నెయ్యని నివేదించిన సిట్



- ❖ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న వైసిపి...
- ❖ మక్కెన పై కక్షతో చేస్తున్న ఆరోపణలు తగవు
- ❖ వైసిపి వ్యాఖ్యలను ఖండించిన టిడిపి నాయకులు

**వినుకొండ మేజర్ న్యూస్ :** శ్రీవారి లడ్డులో నెయ్యి కల్తీ చేశారని సిట్ సుప్రీంకోర్టుకు నివేదిక ఇస్తే అవగాహన లేకుండా వైసిపి నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని టిడిపి నాయకులు ఖండించారు. శుక్రవారం స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి లీగల్ సెల్ నాయకులు నల్లబోతు రామకోటేశ్వరరావు, సైదారావు, టిడిపి నాయకులు పల్లె మీసాల దాసయ్య లు మాట్లాడారు. వైసిపి పాలనలో లైసెన్సు లేని డైరీల నుండి కొటేషన్లు ఇచ్చి కల్తీ నెయ్యి సరఫరాకు కాంట్రాక్టులు ఇచ్చారని, శ్రీవారి లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీ నెయ్యి పై టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని అరెస్టు చేయబోతే ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లడం జరిగిందని, లడ్డు నెయ్యి కల్తీపై సుప్రీంకోర్టు సిట్ దర్యాప్తుకు ఆదేశించడం జరిగిందన్నారు. 15 నెలల విచారణ జరిపిన సిట్ తిరుమల తిరుపతి లడ్డు నెయ్యిలో కల్తీ జరిగిందని చార్జిషీట్ వేస్తే అందుకు సమాధానం చెప్పలేక వైసిపి డైవర్షన్ పాలిటిక్స్ చేయటం సిగ్గుచేటు అన్నారు. శ్రీవారి లడ్డు నెయ్యి కల్తీ చేయడమే కాక నేడు దాటవేస్తూ దేవునిపై కూడా రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా స్వామి వారి లడ్డు లో నెయ్యి కల్తీ చేసిన వారిని దేవుడు క్షమించడని అన్నారు. వినుకొండ లో వైసీపీ నాయకులు బి రామ్మూర్తి, ఎంఎన్ ప్రసాదులు అంశాలపై సమగ్ర అవగాహన చేసుకుని మాట్లాడాలన్నారు. డి సి సిబి చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మక్కెన రాజకీయ ప్రస్థానం తెరిచిన పుస్తకమని, అతను చేస్తున్న వ్యాపారం వ్యవసాయం బహిరంగంగా చెప్పడం జరిగిందన్నారు. చేపల చెరువుల ఆక్రమణలు, అవినీతి అని మాట్లాడుతున్న వైసిపి నాయకులకు నాడు తెలియలేదా అని ప్రశ్నించారు. గత వైసిపి పాలనలో మక్కెన మల్లికార్జునరావు వైసిపీలో మీ బొల్లా బ్రహ్మనాయుడు వెంటే ఉన్నారు కదా అప్పుడు అక్రమ చేపల వ్యాపారం కనపడలేదా అని ఎద్దేవా చేశారు. బొల్లా బ్రహ్మనాయుడు వ్యవహార శైలి నచ్చక, పార్టీ లోపాలను గుర్తించి ఆయన టిడిపిలో చేరడం మక్కెన కృషిని గుర్తించిన చంద్రబాబు నాయుడు జెడిసిసి పదవి ఇవ్వటం జీర్ణించుకోలేక కక్షతో నేడు వైసిపి నాయకులు ఆయనపై విషం చిమ్మటం అత్యంత హేయమన్నారు. నాడు రాష్ట్రంలో విద్యాభివృద్ధి క్షీణించిందని మాట్లాడటం ముమ్మాటికి సిగ్గుచేటు ఉన్నారు. వైసిపి పాలనలో ఉపాధ్యాయులను అగౌరవ పరుస్తూ బ్రాందీ షాపుల దగ్గర డ్యూటీ వేసిన చరిత్ర వైసిపిదన్నారు. ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ ఉద్యోగం కూడా ఇవ్వటం చేతగాని అసమర్ధ పాలన సాగించారన్నారు. మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తెచ్చి అభివృద్ధి చేస్తుంటే వైసిపి ఓర్వలేకపోతుందన్నారు. రాష్ట్రంలో రక్షణ లేదని వారి అవివేకానికి నిదర్శనమన్నారు. 20 నెలల కూటమిపాలనలో ఎక్కడైనా దాడులు జరిగాయా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా దాడులు, దోపిడీలు, దుర్మార్గాలు జరిగాయని, నాడు రాష్ట్ర ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రశ్నించిన వారి గొంతులు నొక్కి తప్పుడు కేసులు బనాయించి రాక్షస పాలన సాగించారన్నారు. కూటమి పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో సమర్థవంతమైన లాండ్ ఆర్డర్ కొనసాగిస్తూ ప్రజలకు రక్షణ కల్పించడం వలన నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. మెప్పుకోసం మీరు నిరాధారణమైన ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు, ప్రభుత్వంపై విమర్శలు చేయటం తగదని, రెచ్చగొట్టే విధానాలు మానుకోకపోతే మీకు ప్రజలే తగిన విధంగా బుద్ది చెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో టీడీపీ నాయుకులు బొంకూరు రోశయ్య, పత్తి పూర్ణచంద్రరావు, సుబ్బారావు, అచ్యుత కోటేశ్వరరావు, పెసల వెంకటనారాయణ పాల్గొన్నారు.

# కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులు ఏ మేరకు అలవర్చుకుంటున్నారు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గి రాల మండల పరిధిలోని రేవేంద్రపాడు జిల్లా పరిషత్ పాఠశాలను కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ అధికారులు సందర్శించారు. పాఠశాలలో కంప్యూటర్ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏ విధంగా కంప్యూటర్ స్కిల్స్ పై పరిజ్ఞానాన్ని అందజేస్తున్నారనే విషయాన్ని పరిశీలించారుచైతన్య సారధి ట్రస్ట్ సభ్యులు పూర్ణ మోహన్, నాగరాజు, సీసీఎల్ అధికారులు విపిన్, బలరాం సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఏడాది పదో తరగతి ఎస్ఏ వన్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించిన పది మంది. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గత ఏడాది కంప్యూటర్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 35 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. పాఠశాలకు అవసరమైన ప్రొజెక్టర్, 2 యుపిఎస్ లకు ఇవ్వడానికి అంగీకారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఉపాధ్యాయులు చక్రవర్తి, జ్యోతి, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం సభను జయప్రదం చేయాలి



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** బిదుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామంలో ఫిబ్రవరి 1 ఆదివారం నాడు జరిగే హిందూ సమ్మేళనం సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆహ్వాన పోస్టర్లను, ప్రతి గడపకు కరపత్రాలను జయప్రదం చేయాలని హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ కోరారు. కార్యక్రమంలో నారిశెట్టి కళ్యాణ రమేష్, లోకం పూర్ణచంద్రరావు, తాడికొండ అశోక్, చెన్నం శెట్టి వెంకట సీతారాంబాబు, పసుపులేటి శ్రీనివాసు, బంధం రావూరి రామ మోహన్ రావు, సంక బలరామ కృష్ణమూర్తి, గురజాల దుర్గాప్రసాద్, లక్ష్మీ చెట్టి నాగ శేషు, అంబటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత జి రాంజీ కొత్త చట్టాన్ని ఉపసంహరించాలంటూ నిరసన కార్యక్రమం

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** బి ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు దుగ్గిరాల శివాలయం సెంటర్లో గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాకోతు ఈశ్వరరావు హాజరై మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరారు. వికసిత్ భారత్ జి రాంజీ కొత్త చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని సమర్పించారు.... తదుపరి మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చిన పాలకులు ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా, పార్లమెంటులో చర్చ లేకుండా చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టం పేద ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని, చట్టాన్ని మార్పి సవరణలు చేసి, నిర్వీర్యం చేసే దానికోసం కేంద్ర ప్రభుత్వం పూనుకుందని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ఉపాధి కూలీలు ఉపాధి పనులు చేయడం ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, తద్వారా లక్షల ఎకరాల రైతులకు ప్రయోజనం చేకూరుందని అన్నారు. ఈ నేపథ్యంలో కొత్త చట్టాన్ని తీసుకొచ్చి ఉపాధి కార్మికుల ఉపాధిని



దెబ్బతీసే విధంగా కేంద్ర ప్రభుత్వం నడుం బిగించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పాత చట్టాన్ని కొనసాగించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని. ఈశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు యార్లగడ్డ శివయ్య, ఏమినేని బసవయ్య, చిట్టి బొమ్మ అత్తయ్య, టి శ్రీరామ్మూర్తి, కె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** భారత జాతిపిత అహింసా మార్గంలో స్వాతంత్ర సంగ్రామాన్ని నడిపించిన మహనీయుడు మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు మహాత్మా గాంధీ విగ్రహానికి బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చుందూరు ఉమామహేశ్వ రరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి వేడుకల ను. దుగ్గిరాల గ్రామంలోని కెనాల్ పక్కన గల మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను నిర్వహించారు. మహాత్మా గాంధీ పోరాట స్ఫూర్తి త్యాగమయ జీవన విధానాన్ని స్మరించుకుంటూ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సత్యం, అహింస అనే ఆయుధాలతో భారతదేశానికి స్వాతం త్ర్యాన్ని సాధించిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని గుర్తు చేశారు. బాపూజీ చూపిన సత్యమార్గం, అహింసా సిద్ధాంతాలు నేటి సమాజానికి మరింత అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని, ఆయన చూపిన మార్గంలో నడవడమే జాతిపితకు మనం అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. దేశభక్తి, సేవా భావం, నైతిక విలువలను అలవర్చుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మెహర్, అత్తులూరి సుబ్బు, శ్రీనివాసరావు, మురళి, అప్పారావు, మన్నాన్ షరీఫ్, కడియాల తాండవ కృష్ణ, పొత్తూరి ప్రసాద్, దాసరి నరసింహారావు, కోవూరు బాబు, గాడిపర్తి సురేష్, పల్లెల నాగిరెడ్డి, మాబు, ఆర్య వైశ్య ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని గాంధీజీ సేవలను స్మరించుకున్నారు.

# యూనివర్సల్ కళాశాలలో ఘనంగా ప్లేస్మెంట్ మహోత్సవం



**మేడికొండూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని డోకిపర్రు అడ్డరోడ్డులో గల యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఘనంగా ప్లేస్మెంట్ మహోత్సవం నిర్వహించామని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.కోటి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సాధించిన విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ఆహ్వానించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవ. ఫా.డా.పి బాలస్వామి మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఒక్క ఉద్యోగంతో ఆగిపోకుండా అంచలంచలుగా ఎదిగి వివిధ హోదాలలో పని చేయాలని ఆశిస్తూ వారి తల్లిదండ్రులను దుశాలువతో సత్కరించారు, విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ ను అందించారు మరియు ఈ సంవత్సరం 360 మంది విద్యార్థులు క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో ఉద్యోగం సాధించారని తెలిపారు. ప్రిన్సిపల్ కోటి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి ఉద్యోగాలు సాధించే అవకాశం మరియు మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థు లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల టిపిఓ మహేష్, డిప్లమా కాలేజ్ ప్రిన్సిపల్ జయరామిరెడ్డి, డీన్ ఆఫ్ అకడమిక్స్, వివిధ విభాగాధిపతులు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై పర్యవేక్షిస్తున్న కేజే నెహ్రూ



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాలలో పంచాయతీ పారిశుధ్యం పై డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ పర్యవేక్షించారు. మోరంపూడి గ్రామంలో డోర్ టు డోర్ వెళ్లి తడి చెత్త పొడి సెగ్రిగేషన్ పై ఐవిఆర్ఎస్ కాల్స్ గురించి అవగాహన కల్పించారు. మంచికలపూడి గ్రామ పంచాయతీలో స్వచ్ఛ రథం ద్వారా ప్రజలకు తెలియపరుస్తూ గ్రామాల్లో పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుర్గి మండల కేంద్రంలో మొక్కజొన్న ఫ్యాక్టరీ ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి



దుర్గి మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా దుర్గి మండల కేంద్రం ముటుకూరు రోడ్డులో యాగంటి వెంకటేశ్వర్లు నూతనంగా నిర్మించిన శ్రీ యాగంటి పెద్ద రామయ్య ఆగ్రోస్ మొక్కజొన్న ఫ్యాక్టరీని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ, ఇలాంటి పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, రైతులు పండించే మొక్కజొన్నకు మంచి మార్కెట్ లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ఆర్థికాభివృద్ధికి పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నిర్వాహకులు యాగంటి వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కోలగుట్లలో పుష్పాలంకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి

దుర్గి మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా దుర్గి మండలం కోలగుట్ల గ్రామానికి చెందిన గరిణే రామారావు కుమార్తె పుష్పాలంకరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని చిరంజీవి నైనికను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ, కుటుంబంలో శుభకార్యాలు ఆనందం, సంతోషాలను తీసుకువస్తాయని పేర్కొన్నారు. చిన్నారి నైనిక ఆయురారోగ్యాలతో, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలోరాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కు॥ శివారెడ్డి, దుర్గి మండలమార్కెట్ యార్డ్ చైర్మన్ లింగ బ్రహ్మయ్య, ఎంపీపీ సాయి శంకర్, జానకి రామయ్య, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకను మరింత వైభవంగా నిర్వహించారు.

## ఆత్మకూరు గ్రామం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహణ




దుర్గి మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ఆత్మకూరు గ్రామం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దుర్గి మండల తహసీల్దార్ వర కుమార్, పాటు పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అధ్యక్షులు కె. ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల సిబ్బంది, ఆత్మకూరు గ్రామ పెద్దలు, ఎస్సీ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సీ కాలనీ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మౌలిక వసతులు, ప్రభుత్వ పథకాల అమలు, న్యాయపరమైన హక్కులపై చర్చ జరగ్గా, అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పౌరుల హక్కులపై అవగాహన పెంపొందించడంతో పాటు, సామాజిక న్యాయం సాధన దిశగా ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అధికారులు పేర్కొన్నారు.

## దుర్గి మండల కార్యాలయంలో గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంపై అవగాహన సమావేశం



దుర్గి మేజర్ న్యూస్ : పల్నాడు జిల్లా దుర్గి మండల కార్యాలయంలో గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమంపై అవగాహన, ప్రిపేర్డ్నెస్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ వర్కర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం అమలు విధానం, ప్రజలకు అందించాల్సిన వైద్య సేవలు, ముందస్తు ఏర్పాట్లు, శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, మండల స్పెషల్ ఆఫీసర్ హాజరై, గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలు ప్రజలకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ ఆరోగ్య దర్శిని కార్యక్రమం ద్వారా ప్రజారోగ్యంపై మరింత అవగాహన పెంపొందుతుందని వారు తెలిపారు.

## రాజధాని ఏర్పాటుతో మన భూముల విలువలు పెరిగాయి

- గత ప్రభుత్వ హయాంలో రాజధాని ఎక్కడంటే చెప్పలేని పరిస్థితి
- కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సంక్షేమాభివృద్ధి వైపు పయనం
- పార్టీ నేతల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కన్నా





సత్తెనపల్లి మేజర్ న్యూస్ : రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా జరగడంతో మన ప్రాంతంలోని భూముల విలువలు కూడా పెరిగాయని, ఆర్థిక అభివృద్ధి ఇది చేయూతనిస్తుందని, గత ప్రభుత్వంలో రాజధాని ఎక్కడంటే చెప్పలేని దుస్థితి నెలకొందని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు కూటమి నాయకులతో విస్తృతస్థాయి సమావేశ కార్యక్రమంలో శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షులు మస్తాన్ వలి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కన్నా మాట్లాడుతూ.. పదవులు పొందిన వారందరూ బాధ్యతగా, ఐకమత్యంగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదామన్నారు. స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందన్నారు. తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో పిల్లలు ఎంతమంది ఉన్నా 15 వేల రూపాయలు చొప్పున వేసేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ విషప్రచారాలు చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ శ్రీ మినేని వందనాదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ యెల్చినేడి రామస్వామి, గోగినేని కోటేశ్వరరావు, నాగోతు సౌరయ్య, శివనాగ మల్లేశ్వరరావు, పూజల వెంకట కోటయ్య, బాజీ చౌదరి, తోట అంబికా తదితరులు ఉన్నారు.

## మంగళగిరిలో చేనేత కార్మికులకు సబ్సిడీ పనిముట్లు పంపిణీ

### ఉచిత విద్యుత్ పథకం పట్ల హర్షం వ్యక్తం చేసిన చేనేత కార్మికులు



మంగళగిరి మేజర్ న్యూస్ : జాతీయ చేనేత అభివృద్ధి పథకం ద్వారా మంగళగిరి క్లస్టర్ – 1 లోని చేనేత కార్మికులకు శుక్రవారం సబ్సిడీ పనిముట్లను కూటమి నాయకులు పంపిణీ చేశారు. చేనేత జౌళి పరిశ్రమ ఆధ్వర్యంలో 265 మందితో ఏర్పాటు చేసిన మంగళగిరి క్లస్టర్–1 లోని కార్మికులకు తొలివిడతగా 17 మందికి 90% రాయితీతో పనిముట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు స్మాల్ క్లస్టర్లు ఏర్పాటు చేసి చేనేత కార్మికులకు పనిముట్లు, ఆధునిక పద్ధతిలో దుస్తుల తయారీపై శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. క్లస్టర్లతో చేనేత కార్మికులకు అవసరమైన పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ పరికరాల కోసం లబ్ధిదారులు కేవలం పది శాతం చెల్లిస్తే ప్రభుత్వం 90 శాతం భరిస్తూ పరికరాలు అందించడమే కాకుండా షెడ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. కార్మికులకు విస్తృత ప్రయోజనాలను కలిగించే ఈ పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం పెద్దగా పట్టించుకోలేదన్నారు. ఉచిత విద్యుత్ పథకం వల్ల మగ్గాలు కలిగిన 93 వేల కుటుంబాలు, మర మగ్గాలు కలిగిన 10,534 కుటుంబాలకు కలిపి మొత్తం 1,03,534 కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం కింద లబ్ధి పొందనున్నాయని తెలిపారు. చేనేత అతి పెద్ద రంగమని దీన్ని గుర్తించి ఆనాడే అప్పటి సీఎం ఎన్టీ రామారావు ఆప్కో ఏర్పాటు చేసి ప్రోత్సహించారని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంతో సంప్రదింపులు జరుపుతూ రాష్ట్రానికి ఎక్కువ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటుందన్నారు. ఆధునిక పరికరాల వినియోగం వల్ల చేనేత కార్మికులు ఎదుర్కొనే కీళ్ల నొప్పులు వంటి సమస్యలు దూరం కానున్నాయని అన్నారు. చేనేత దినోత్సవం రోజున చేనేతలకు ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకం అమలు అవుతున్న సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు చేనేత కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావు అధ్యక్షత వహించగా, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, ఎం టి ఎం సి జనసేన అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీ రావు, బిజెపి పట్టణ అధ్యక్షులు నాగేశ్వరరావు, టిడిపి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, శివాలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జంజనం వెంకట సుబ్బారావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వంగర హనుమాన్, జిల్లా చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు సాయిప్రసాద్, డివో శ్రీధర్, నాయకులు ఆకురాతి నాగేంద్రం జొన్నాదుల బాలకృష్ణ, విజయవాడ వీవర్ సర్వీస్ సెంటర్ ప్రతినిధి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ – లెప్రసీపై అవగాహన ర్యాలీ




మంగళగిరి మేజర్ న్యూస్ : నగరంలోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో జాతీయ కుష్టు వ్యాధి నిరోధన దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం స్పర్శ – లెప్రసీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎయిమ్స్ నర్సింగ్ విద్యార్థులు, వీజే జూనియర్ కాలేజీ విద్యార్థులు, హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ హాజరై జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహాత్మా గాంధీ వర్ధంతిని దేశవ్యాప్తంగా జాతీయ కుష్టు వ్యాధి నిరోధన దినోత్సవంగా జరుపుతూ, వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. వ్యాధి లక్షణాలు కనపడిన వారు కుష్టు వ్యాధి ఉందని సమాజం దూరంగా ఉంచుతుందని మూఢనమ్మకాల అపోహలతో వైద్యం చేయించుకోకుండా శారీరకంగా, మానసికంగా కుంగిపోతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుష్టు వ్యాధి నిర్మూలనకు ఎంతో కృషి చేస్తుందన్నారు. కుష్టు వ్యాధికి ప్రభుత్వ వైద్యశాలల్లో అందించే ఉచిత వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ డీపీఎంఓ జోసెఫ్, ఎయిమ్స్ డెర్మటాలజీ హెచ్వోడీ డాక్టర్ హరిత, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ కిషోర్, నర్సింగ్ ట్యూటర్ అవంతి, తెలుగుదేశం పార్టీ నాయకులు మాదల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా మేదరమెట్ల రామశేషగిరిరావు ఏకగ్రీవ ఎన్నిక



నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ సెపక్ తక్రా అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ విద్యావేత్త, ఎంఏఎం విద్యాసంస్థల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి. శ్రీనివాసులు ఒక ప్రకటన విడుదల చేశారు. అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకు న్నట్లు ఆయన తెలిపారు. రామశేషగిరి రావు కి ఉన్న విశిష్ట నాయకత్వ లక్షణాలు, పరిపాలనా అనుభవం, క్రీడల పట్ల, ముఖ్యంగా సెపక్ తక్రా క్రీడ పట్ల ఆయనకు ఉన్న మక్కువను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. రామ శేషగిరి రావు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సెపక్ తక్రా క్రీడ కబడ్డీ, కోకో లాగా స్థానిక రాష్ట్రవ్యాప్తంగా దేశ విదేశ స్థాయి లో మరింత అభివృద్ధి చెందుతుందని, క్రీడాకారు లకు మంచి ప్రోత్సాహం లభిస్తుందని అసో సియేషన్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన నియామకం పట్ల పలువురు క్రీడా ప్రముఖులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# పల్నాడు జిల్లాలో ముగ్గురు మత్స్య శాఖ అధికారులపై వేటు

## గత ప్రభుత్వంలో రూ. 3.75 కోట్ల మేరకు జరిగిన అవినీతి పై విచారణ పూర్తి

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లాలోని మత్స్య శాఖలో ముగ్గురు అధికారులను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా ప్రభుత్వం అందజేసిన 3.75 కోట్ల రూపాయల విలువచేసే చేప పిల్లలను మత్స్యకారుల ప్రయోజనార్థం నదిలో కలిపే అంశంలో ఈ అవినీతి చోటు చేసుకుందంటూ సయ్యద్ రోషన్ ఫిర్యాది మేరకు మత్స్య శాఖ కమిషనరేట్ వారు విచారణకు ఆదేశించారు. 2022 నుండి 2024 వరకు మూడేళ్ల పాటు చేప పిల్లల పెంపకం నుండి నదిలో కలిపేవరకు జరిగిన అన్ని రకాల ప్రాసెస్లో చోటుచేసుకుందని,, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిస్తే వాస్తవాలు బయటపడతాయని ఆ ఫిర్యాదులో పేర్కొన్నట్లుగా తెలిసింది. ఫిర్యాదు చేయడంతో పాటు న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించడంతో కోర్టు ఆదేశాలు ఫిర్యాదుదారునికి అనుకూలంగా రావడంతో పాటు కమిషనరేట్ అధికారులకు పల్నాడు జిల్లాలోని మత్స్య శాఖలో జరిగిన అవినీతిపై విచారణకు ఆదేశించే విధంగా ఆదేశాలు వెలువడినట్లుగా తెలిసింది. కమిషనరేట్ కు ఫిర్యాదు, కోర్టు ఆదేశాలు కూడా రావడంతో ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు చెందిన మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు కే శాంతి నేతృతంగా జరిగిన విచారణకు ఆదేశించింది. ఈ విచారణలో విస్తు పోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. నాగార్జునసాగర్ డ్యాం, కేఎల్ రావు ప్రాజెక్టు పులిచింతల, బుగ్గ వాగు డ్యామ్ లలో కలిపే చేప పిల్లల అంశంలో ఈ అవినీతి చోటు చేసుకుందని విచారణ అధికారిగా ఉన్న కే శాంతి ధ్రువపరిస్తూ కమిషనరేట్ కు నివేదిక అందజేశారు. అవినీతి జరిగిందని ఏడాది క్రితమే ఫిర్యాదులు అందగా అప్పటి నుండి ఇప్పటివరకు జరిగిన విచారణలో అవినీతిలో ముగ్గురు అధికారు లు భాగస్వాములు అయినట్లుగా ఉన్నతా ధికారులకు అందజేసిన నివేదిక స్పష్టం చేసింది. ప్రధానంగా పల్నాడు జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ సంజీవరావు, పల్నాడు జిల్లా మత్స్యశాఖ సహాయ పరిశీలకురాలు జి భాగ్యలత, పల్నాడు జిల్లా మత్స్య శాఖ సహాయ పరిశీలకులు టీవీ ఏ శ్రీనివాసరావు ఈ అవినీతిలో భాగస్వాములైనట్లుగా తేలడంతో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆదేశాలు వెలుపడ్డాయి. అంతేకాక మత్స్యశాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కు రావాల్సిన 2.50 లక్షల రూపాయల రెవిన్యూను సదరు అవినీతి అధికారుల వలన నష్టపోయినట్లుగా విచారణలో పొందుపరచడం జరిగినది. లైసెన్సులు జారీ చేసే అంశంలోనే ఈ అవినీతి చోటు చేసుకుందనే విషయాన్ని కూడా సదరు విచారణ అధికారి ఉన్నత అధికారులకు నివేదించిన నివేదికలో దృవీకరించడం జరిగినది. మూడేళ్లలో సుమారు మూడు కోట్ల రూపాయల అవినీతిలో భాగస్వాములైన అవినీతి అధికారుల అక్రమ సంపాదనపై ఏసీబి అధికారులతో విచారణ జరిపించి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలని బాధిత వర్గంతో పాటు పల్నాడు జిల్లా ప్రజల కోరుకుంటున్నారు.

# రసవత్తరంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

- నాలుగు పళ్ళ ఏ భాగంలో ఏలూరు జిల్లా ఫస్ట్
- 6 పళ్ళ విభాగంలో నంద్యాల జిల్లా ఫస్ట్



**మాచవరం, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజక వర్గం మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 70 కళ్యాణ మహోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్లబలప్రదర్శన పోటీలు రసవత్తరంగా కొనసాగుతున్నాయి ..నాలుగు పళ్ళ విభాగంలో.... ఏలూరు జిల్లా నూజివీడు మండలం నూజివీడు గ్రామానికి చెందిన మేడగం హర్షవర్ధన్ రెడ్డి, కొలుసు పార్థసారథి మినిస్టర్ ఎడ్ల జత 4600 అడుగుల దూరాన్ని లాగే మొదటి బహుమతి 35 000 రూపాయలు కైవసం చేసుకున్నారు. కె.ఆర్ . ఆర్ బుల్స్ గోవర్ధన్ రెడ్డి, ప్రవళిస్, మేళ్లచెరువు గ్రామం, మండలం సూర్యాపేట జిల్లాకు చెందిన ఎడ్ల జత 4541.4 అడుగుల దూరాన్ని తాగితే బహుమతి 30 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. వి జి ఆర్ బుల్స్ వెంకటగిరి హేమలత నాయుడు, ఎడ్ల జత ఎర్రపాలెం గ్రామం ఖమ్మం మండలం ప్రకాశం జిల్లాకు చెందిన ఎడ్లజత 4400 దూరాన్ని లాగి తృతీయ బహుమతి 25 వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా ముప్పాల మండలం మాదల గ్రామానికి చెందిన ఉన్నబోయిన విష్ణు భరత యాదవ్ ఎడ్ల జత 4226.9 అడుగులో దూరాన్ని లాగి నాలుగో బహుమతి 20 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం క్యాసనపల్లి గ్రామానికి చెందిన నెల్లూరు రామకోటయ్య ఎడ్ల జత 39 27.11 అడుగుల దూరాన్ని లాగి 5 బహుమతి 15000 రూపాయలను కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా కారంపూడి మండలం కారంపూడి గ్రామానికి చెందిన బొమ్మన పద్మావతి ఎడ్ల జత 3713.10 అడుగుల దూరాన్ని లాగి ఆరో బహుమతి పదివేల రూపాయలు చేసుకున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కూ రగల్లు గ్రామానికి చెందిన శ్రీలత ఎడ్ల జత 3000 అడుగుల దూరాన్ని లాగి ఏడవ బహుమతి 800 రూపాయల కైవసం చేసుకున్నారు..... ఆరు పళ్ళ వి భాగంలో... బి.ఎస్.ఎస్ రెడ్డి, బి ఆర్ కే రెడ్డి నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామానికి చెందిన ఎడ్ల జత 48 79 అడుగుల దూరాన్నిలాగి మొదట బహుమతి 40 వేల రూపాయలు కైవసం చేసుకున్నాయి. కృష్ణా జిల్లా యనమలకుదురు గ్రామం మండలం గ్రామానికి చెందిన అనంతనేని శ్రీ కావ్య శ్రీమధుల ఎడ్ల జత 48 40.7 అడుగుల ద్వారా ద్వితీయ బహుమతి 30 వేల రూపాయల కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేసాను పల్లి గ్రామం చెందిన నెల్లూరు రామకోటయ్య ఎడ్ల జత 4832.3 అడుగుల దూరాన్నిలాకి తృతీయ బహుమతి 25000 రూపాయలు కైవసం చేసుకున్నారు. బి.ఎస్.ఎస్. రెడ్డి, బి ఆర్ కే రెడ్డి నంద్యాల జిల్లా పాణ్యం మండలం ఎస్ కొత్తూరు కు చెందిన ఎడ్ల జత 4600 అడుగుల దూరాన్ని లాగి నాలుగో బహుమతి 20000 కైవసం చేసుకున్నాయి. బాపట్ల జిల్లా వేటపాలెం గ్రామం వేటపాలెం మండలం మీకు చెందిన దేవరపల్లి జానకి రెడ్డి హర్షిక రెడ్డి అక్కినేని రేణుక చౌదరి కమాండ్ ఎడ్ల జత 4419 3 అడుగుల దూరాన్ని లాగి 15 వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. గుంటూరు జిల్లా పత్తిపాడు గ్రామం పత్తిపాడు మండలానికి చెందిన పమిడి అంజయ్య చౌదరి ఎడ్ల చేత 4244 అడుగు దూరాన్ని లాగి ఆరో బహుమతి 10000 రూపాయలు కైవసం చేసుకున్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన ఆల రాజేష్ యాదవ్ మేస్త్రి ఖాదర్ మస్తాన్ బుల్స్ ఎడ్ల జత 4200 అడుగుల దూరాన్ని లాగే 8000 రూపాయలు కైవసం చేసుకున్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా సంఘం కమిటీ బహుమతులు అందజేశారు.

## ఘనంగా పంచముఖ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక షరాఫ్ బజార్ లోనే శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచము ఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల భాగంగా శుక్రవారం శ్రీ సూర్య ప్రభ వాహన సేవ, శ్రీ చంద్ర ప్రభ వాహన సేవ పట్టణ పురవీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో హరి ప్రసాద్ మాట్లాడుతూ 28వ తేదీ ప్రారంభమైన స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి మూడో తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.ఏడు రోజులు పాటు జరిగే స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భక్తులు విశేషంగా పాల్గొని స్వామి వారినీ దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని పేర్కొన్నారు. ఎంతో విశిష్టత కలిగిన ఆలయంలో జరిగే వార్షిక ఉత్సవాలలో భక్తులు విశేషంగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఆలయ వంశపారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి, కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ మహిమాన్వితమైన పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు భక్తులు తరలిరావాలని పేర్కొన్నారు. వైఖానస ఆగమోక్తంగా జరిగే ఉత్సవాలలో 31వ తేదీ రాత్రి శ్రీ సువర్చల హనుమత్ కళ్యాణం, ఫిబ్రవరి ఒకటో తేదీ రాత్రి రథోత్సవము, రెండో తేదీ ఉదయం శ్రీ చక్రస్నానం, పూర్ణాహుతి, మూడో తేదీ పుష్పోత్సవము, నాలుగో తేదీ తిరుప్పావడ సేవ కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. కార్యక్రమంలో భాగవతుల నిఖిల్ శాండిల్య, పలువురు స్థానికులు, విశేష సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




## టెన్త్ లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి: ప్రభుత్వ చీఫ్ విప్ జీవి



**వినుకొండ మేజర్ న్యూస్:** క్రీడలకు ప్రాధాన్యత కల్పించండి ఉత్తమ విద్యార్థులకు శివశక్తి అవార్డులు పదో తరగతి (టెన్త్) పరీక్షల్లో వినుకొండ నియోజకవర్గం నుండి 2 వేల మంది విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమావేశమయ్యారు. విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రణాళికాబద్ధమైన అధ్యయనం చేయాలన్నారు. బలహీనంగా ఉన్న సబ్జెక్టులపై దృష్టి సారించి విద్యార్థులకు మంచి బోధనను అందించాలని సూచించారు. ప్రతి శనివారం నో బ్యాగ్ డే పాటిస్తూ విద్యార్థులకు క్రీడల్ని ప్రోత్సహించి, నైతిక విలువలు, మానవతా విలువలు బోధించాలని తెలిపారు. పదో తరగతిలో వినుకొండ నియోజకవర్గం లో స్టేట్ ఫస్ట్, జిల్లా ఫస్ట్ మార్కులు వచ్చిన విద్యార్థులకు, ఉత్తమ విద్యార్థి, ఉత్తమ స్కూలు, ఉత్తమ ఉపాధ్యాయులు మూడు విభాగాల్లో శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ నుండి ఉత్తమ అవార్డులు, రివార్డులు ప్రధానం చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ర్యాంకులతోపాటు క్రమశిక్షణ ఉన్నత ఆశయాలు అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని సూచించారు. సమావేశానికి డిప్యూటీ డీఈవో సుభాని, రిసోర్స్ పర్సన్ ప్రసాదరావు రావు, ఎంఈఓ జఫ్రెల్లా ఖాన్ తదితరులు ఉన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పల్నాడు జిల్లా గోడ ప్రతుల క్యాలెండర్ ను శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి పి రమాదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాలండర్లో ఉద్యోగులకు సంబంధించిన సమాచారం మరియు సెలవులు పొందుపరచటం ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు ఈ సందర్భంగా క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్ మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన బకాయిలు, 12వ పిఆర్సి, మధ్యంతర భృతి తదితర ఆర్థిక, ఆర్థిక సంబంధం లేని సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో కోసూరు యూనిట్ సంయుక్త కార్యదర్శి శివుడు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమం

### మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో శుక్రవారం నిర్వహించారు. టీడీపీ నాయకులు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, మంగళగిరి మండల అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావులు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు. ప్రధానంగా సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని పేర్కొన్నారు. బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆయన ఆశయాలను అందరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మహమ్మద్ ఇబ్రహీం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు,రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షులు గాదె పిచ్చిరెడ్డి, వాకా మాధవరావు, జొన్నాదుల బాలకృష్ణ, గోసాల రాఘువ, నక్కా రాజశేఖర్, మన్యం రమేష్, వంగర హనుమాన్, చెల్లూరి సత్యనారాయణ, చావలి ఉల్లయ్య,మహమ్మద్ ఆరిఫ్,భైరబోయిన శ్రీనివాసరావు, సందు సురేష్, రాయపూడి కిరణ్ కాబోతు శ్రీనివాస్, రవి యాదవ్, నల్లగొండ పరమేశ్వరరావు, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, గేరా జనార్దన్, సైనాధం శ్రీనివాసరావు, కట్టెపోగు ఉదయభాస్కర్, తోట కరుణ కుమార్, కౌతరపు శ్రీనివాసరావు, కొత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను సాగించాలి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు



పిడుగురాళ్ల ,మేజర్ న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ చిత్రపటానికి గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్రోద్యమంలో మహాత్మా గాంధీ చేసిన పోరాటం మనం ఎప్పటికీ మరువలేనిమని,సత్యం,అహింసలేఆయుధాలుగా చేసుకొని బ్రిటిష్ వారి కబంధహస్తాల నుండి మనజాతికి విముక్తి కల్పించిన మహనీయుడు గాంధీజీ అని, ఆయన ఆశయాలను నేటి యువత కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన,బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారాయణను కలిసిన గుంటూరు నగర కమిషనర్



గుంటూరు మేజర్ న్యూస్: జిఎంసి కమిషనర్ గా ఇటీవల భాధ్యతలు తీసుకున్న కె. మయూర్ అశోక్ శు క్రవారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పి. నారాయణని సిఆర్డిఏ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు నగర అభివృద్ధి పై పలు సూచనలు చేసినట్లు కమిషనర్ కార్యాలయం నుండి వెలువడిన ప్రకటనలో తెలిపారు.

## గ్రామ ఆరోగ్య దర్శిని పై సమావేశం. ఎ.డి.ఏ



మాచవరం, మేజర్ న్యూస్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మాచవరం మండల ప్రత్యేక అధికారి, బత్తుల శ్రీకృష్ణదేవరాయలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఇంచార్జ్) వై పి ఏ ప్రసాద్ ఆధ్వర్యంలో, ప్రభుత్వం వారు క్రొత్తగా ప్రవేశపెట్టిన గ్రామ ఆరోగ్య దర్శిని ప్రోగ్రామ్ మీద సమావేశం జరిగినది. ఈ సమావేశము నందు మండల ప్రత్యేక అధికారి "గ్రామ ఆరోగ్య దర్శిని అనేది గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నడిచే ఆరోగ్య & పోషణ సమీక్ష వేదిక అని, ఇది సమాజం, పంచాయతీ, అంగన్వాడీలు, పాఠశాలలు, ఆరోగ్య సిబ్బంది కలిసి పిల్లల పోషణ, తల్లి–శిశు ఆరోగ్యం, జీవనశైలి వ్యాధుల నివారణ కోసం నెలవారీ సమీక్షలు, సామాజిక ఆడిట్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఇంచార్జ్) వై పి ఏ ప్రసాద్, మాచవరం మెడికల్ ఆఫీసర్, డాక్టర్ అన్వేష్ మండల విద్యాశాఖ అధికారి2 డి శ్రీధర్ పలు సూచనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పలు శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం



దాచేపల్లి మేజర్ న్యూస్ : పూజ్య బాపూజీ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జరగబోవు స్పర్శ లెప్రసీ అవగాహన కార్యక్రమం గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దాచేపల్లి నందు అవగాహన సమావేశం ప్రారంభించడం అయినది. వైద్యులు డాక్టర్ ఎస్.కె.షాహీన్ సుల్తానా మాట్లాడుతూ.. చర్మంపై రాగి రంగు, స్పర్శ లేనిమచ్చలు ఉన్నట్లయితే గ్రామంలోని ఆరోగ్య సిబ్బందిని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను కలిసి చర్మ వ్యాధి పరీక్షలు ఉచితంగా చేయించుకోవాలని, కుష్టు వ్యాధి రోగుల పట్ల వివక్షత లేకుండా, కుటుంబంలోనూ సమాజంలోనూ సభ్యులుగా ఆదరించిక వివక్షకు గురవుతున్న వ్యక్తులకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని చెప్పటమైనది. ప్రజలందరూ ఈ అవగాహన సమావేశాలు ఉపయోగించుకొని అనుమానం ఉన్నవారు సిబ్బందిని కలవలసినదిగా చెప్పడమైనది ఈ కార్యక్రమంలో డాక్టర్ మధు, ఆరోగ్య విస్తరణ అధికారి పట్టాభి, హై మైత్రి, సూపర్వైజర్లు లక్ష్మయ్య, లలిత ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ జగన్మోహన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలి మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

– బోలె బాబా డైరీ గత టిడిపి హయాం నుంచే తిరుమల దేవస్థానానికి నెయ్యి సరఫరా చేస్తుంది – చిట్టా విజయ భాస్కర్ రెడ్డి



నరసరావుపేట మేజర్ న్యూస్ : తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం తయారుచేసిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందనే ఆరోపణలు అబద్ధమని సిబిఐ దర్యాప్తు సంస్థ దాఖలు చేసిన చార్జిషీట్లో నిరూపతమైన దృష్ట్యా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తక్షణమే వైయస్ జగన్మోహన్ రెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నరసరావుపేట స్థానిక గుంటూరు రోడ్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ ప్రతిరోజు లక్షలాదిమంది దర్శించుకునే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం తయారు చేసే నెయ్యిలో కొవ్వు కలిసిందని చేసిన ఆరోపణలు అవాస్తవమని, ప్రసాదం తయారు చేసే నెయ్యిలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని సుప్రీంకోర్టు నియమించిన సిబిఐ దర్యాప్తు సంస్థ సుప్రీం కోర్టులో చార్జిషీటు దాఖలు చేసిందని, ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఆరోప ణలు చేసిన చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్లు ఇద్దరు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికి బహి రంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. బోలె బాబా సంస్థ గతంలో 2018లో తెలుగుదేశం పార్టీ హయాంలోనే తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యి సరఫరా చేసింది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఈ సంస్థ 2019 ఫిబ్రవరి నెలలో ఈ సంస్థ ద్వారా టిటిడి 82,000 లీటర్ల నెయ్యి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సంస్థ ప్రస్తుతం పేరు మార్చుకొని శ్రీహర్ష డైరీ పేరుతో కొనసాగు తుందన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాం లోనే ఈ సంస్థ ద్వారా నెయ్యి తీసుకున్నారు. నెయ్యి కల్తీ పాపం ఎవరిదని చంద్రబాబు నాయుడు ని మాజీ ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. నెయ్యి లో కల్తీ తెలుగుదేశం ప్రభుత్వ హయాం నుండి మొదలైందని దీనికి మీరు ఎందుకు శిక్షార్హులు కారని కూటమి పాలకులను ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ హయంలోనే వైకుంఠ ఏకాదశి నాడు జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయార న్నారు. గోదావరి పుష్కరాల్లో 29 మంది భక్తులు, సింహాచలం గోడ కూలి ఆరుగురు భక్తులు, శ్రీకాకుళం లో 12 మంది భక్తులు చనిపోయారన్నారు. ఈ మరణాలన్నీ టీడీపీ హయాంలోనివి కావా చంద్రబా బు నాయుడు అని ప్రశ్నించారు.? శ్రీశైలంలో స్థానిక ఎమ్మెల్యే దర్శనం టికెట్లు అమ్ముకొని అవినీతికి పాల్ప డుతున్నాడని, అక్కడి ఫారెస్ట్ అధికారులను స్థానిక ఎమ్మెల్యే కొట్టినప్పటికి అతని మీద ఎటువంటి చర్యలు కూటమి ప్రభుత్వం తీసుకోవట్లేదు అని ఆరోపించారు, అదేవిధంగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే అవినీతిని తవ్వి చూస్తే పుట్టలు పుట్టలుగా ఈయన అవినీతి భాగవతం బయటపడుతుందని తెలియజేశారు. పల్నాడు జిల్లాలో రేపు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున 101 కొబ్బ రికాయలు కొట్టి లడ్డు ప్రసాదం పై చంద్రబాబు నాయుడువేసిన నిందను పూర్తిగా తొలగించమ ని ఆ దేవదేవుని ప్రార్థిస్తామన్నారు. లడ్డు ప్రసాదం పై నిందలు వేసిన చంద్రబాబు నాయుడుమరియు పవన్ కళ్యాణ్ లు ఇద్దరు వైయస్ జగన్మోహన్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాజకీయ చరిత్రలో భారీ కుట్రకు తెర లేపిందని, గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబునాయుడు ఆరోపణ చేశారు. ఎటువంటి దర్యాప్తు మరియు ప్రాథమిక సమాచారం లేకుండా ఆరోపణలు చేయడం సమంజసం కాదని ప్రభుత్వానికి చివాట్లు పెట్టి సుప్రీంకోర్టు ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తును వేసిందన్నారు. విచారణ చేసిన సిబిఐ దర్యాప్తు సంస్థ లడ్డు తయారుచేసిన నెయ్యిలో గాని ,లడ్డు ప్రసాదంలో గాని ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని ,ఇందులో ఎటువంటి వాస్తవం లేదని సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించిందన్నారు. తప్పుడు ఆరోపణలు చేసిన చంద్రబాబు నాయుడు మరియు పవన్ కళ్యాణ్ ఇద్దరు వైయస్ జగన్మోహన్ రెడ్డి కి బహిరంగ క్షమాపణ చెప్పాలని, అంతేకాకుండా తిరుపతి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై ప్రచారం చేయాలని క్యాబినెట్ సమావేశంలో మంత్రులకు సూచిం చిన చంద్రబాబు నాయుడు దుర్మార్గమైన పరిపాలన చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఫ్లెక్సీలు వేశారు. ఈ వ్యవహారంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అనుమతి తీసుకొని అన్ని జిల్లా కేంద్రాలలో పోలీస్ స్టేషన్లో కేసులు పెడతామని, కోర్టును సైతం ఆశ్రయిస్తా మని, ఈ తిరుమల లడ్డు ప్రసాదం ఆరోపణల వ్యవహారంలో లేని ఆరోపణలను ఉన్నట్లుగా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రచారం చేస్తున్నారు. వీరిద్దరి వ్యవహార శైలి అత్త ఆరాటం కోడలి పోరాటం లా ఉన్నదని ఎద్దేవా చేశారు. అబద్ధపు పోరాటంలో ఫలితం శూన్యమని, బాబాయ్ ,అబ్బాయిలు ఇద్దరు కలిసి ఆ దేవదేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామిని వీధుల్లోకి లాగారని, ఈ పాపం మీదే అని, ఫ్లెక్సీలు ముద్రించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


# ముప్పాళ్ళ ఎంపీపీ ఎన్నికకు కుదిరిన ముహూర్తం

- 8ఫిబ్రవరి 4న మండల పరిషత్ సమావేశం
- 8 ఎం పి డి ఓ రత్నం
- ఎంపీపీగా రుద్రవరం ఎంపీటీసీ కళ్ళం వీర భాస్కర రెడ్డి?



సత్తెనపల్లి, మేజర్ న్యూస్ : ముప్పాళ్ళ మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక కు ముహూర్తం కుదిరింది. ఫిబ్రవరి 4వ తేదీన ఇందుకు సంబంధించిన సమావేశం జరుపనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి రత్నం శనివారం తెలిపారు. గతంలో ఎంపీపిగా పనిచేసిన ఎం పద్మ పై ఎంపీటిసి లు అవిశ్వాస తీర్మానం పెట్టడంతో అవిశ్వాసం నెగ్గింది. ఈ నేపథ్యంలో ఎంపిపి సిటు ఖాళీ కావడంతో ఎంపిపి ఎన్నికకు సంబంధించి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసిందని ఫిబ్రవరి 4వ తేదీన ఎన్నిక జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే ప్రత్యేక సమావేశానికి సంబంధించి ఎంపిటీసీ లకు సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరుతూ నోటిసు కుడా జారీ చేయడం జరిగిందని అయన తెలిపారు. ఎంపీటీసీల పదవీకాలం మరో 9 నెలలు మాత్రమే ఉంది.

### ఎంపీపీగా రుద్రవరం ఎంపీటీసీ కళ్ళం?



ముప్పాళ్ళ మండలంలో 12 మంది ఎంపీటీసీలకు గాను ఒకరు మృతి చెందగా పదిమంది ఎంపీటీసీలు వైసిపి,ఒకరు జనసేన నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో ముగ్గురు 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందే తెదేపాలోచేరారు. తాజా మాజీ ఎంపీపీ ఎం పద్మకు వ్యతిరేకంగా జరిగిన అవిశ్వాస తీర్మానంలో ఏడుగురు సభ్యులు పాల్గొని ఓట్లు వేశారు. దీంతో ఖాళీ స్థానానికి ఎన్నికల సంఘం ఉత్తర్వులు మేరకు జరుగుతున్న ఈ సమావేశంలో ఎంపీపీగా రుద్రవరం ఎంపీటీసీ కళ్ళం వీర భాస్కర రెడ్డిని ఎంపీపీగా ఎన్నుకునేందుకు అవకాశమున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ అధిష్ఠానం ఆశీస్సులు కళ్ళం కు పుష్కలంగా ఉన్నాయి. వైయస్సార్సీపీలో ఎంపీటీసీగా గెలుపొందిన కళ్ళం వీర భాస్కర రెడ్డి గత ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీలో చేరి, కన్నా లక్ష్మీనారాయణ గెలుపుకు తన వంతు బాధ్యతగా పనిచేశారు. కళ్ళం మండల పరిధిలోని బొల్లవరం గ్రామానికి చెందినవాడు కాగా సత్తెనపల్లిలో ప్రముఖ న్యాయవాదిగా పనిచేస్తూ సౌమ్యుడిగా పేరు ఉంది. ఎంపీపీగా ఆయన ఎన్నిక లాంచనమేనని సమాచారం.

## బాధితులకు అండగా సీఎం సహాయనిధి

### రూ. 17 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, మేజర్ న్యూస్: ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో లేని వ్యాధులతో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందిన రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు నియోజకవర్గంలోని 26మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.17,01,445 ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే కన్నా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే పార్టీ నుంచి సహాయం అందిస్తామన్నారు.



కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ తెదేపా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, పట్టణ, ముప్పాళ్ళ పార్టీల అధ్యక్షులు మస్తాన్ వలి, బత్తుల నాగేశ్వరరావు తదితరులున్నారు.

# గాంధీజి సిద్ధాంతాల సాధనే.... ఘన నివాళి

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాలు

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జీవన విధానం, స్వీయ క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక సమానత్వం పట్ల ఆయన చూపిన అంకితభావం నేటి తరానికి మార్గదర్శకమని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం గాంధీ జి వర్ధింతి ని పురస్కరించుకొని అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో నూ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### సిద్ధాంతాల సాధనే నిజమైన నివాళి : ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



నేటి కాలంలో పెరుగుతున్న అసహనం, హింస, స్వార్థం మధ్య గాంధీ ఆలోచనలు మరింత అవసరంగా మారాయి. మన ఆలోచనల్లో, మాటల్లో, కార్యాచరణలో సత్యం, అహింస పాటించినప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రఘురామ్ నగర్ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షులు మస్తాన్ వలి, పార్టీ రాష్ట్ర నాయకులు చౌటా శ్రీనివాసరావు, పోతుగంటి రామకోటేశ్వరరావు, పూజల వెంకట కోటయ్య, సయ్యద్ బాబు తదితరులున్నారు.

### వైయస్సార్సీపి ఆధ్వర్యంలో...



అహింస ఆయుధంతోనే స్వాతంత్ర ఉద్యమంలో జాతిని ఐక్యం చేసి ముందుకు నడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ అని వైయస్సార్సీపీ నేతలు పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు సహారా మౌలాలి, రాష్ట్ర వాణిజ్య విభాగం సంయుక్త కార్యదర్శి అచ్యుత శివప్రసాద్.

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...



స్వాతంత్రోద్యమ నాయకుడు, అహింస సిద్దంత కర్త జాతిపిత మహాత్మా గాంధీ గారి 78వ వర్ధంతి కార్యక్రమాన్ని సత్తెనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి జ్ఞానరాజుపాల్,పిసిసి కార్యదర్శి మాదం శెట్టి వేదాద్రి, కొత్త లక్ష్మయ్య, చాంద్ భాషా,షేక్ హైదర్ అలీ, కోటపాటి సాంబశివరావు, సిద్దల మోహన్ రావు,దళిత రాష్ట్ర మహాసభ ఉపాధ్యక్షులు కొరబండి ఆందోని తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

### ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘాల ఆధ్వర్యంలో...



పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ బొమ్మల దగ్గర మరియు ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు చౌట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాకింగ్ ట్రాక్ లో ఘనంగా పూజ్య బాపూజీ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాల్లో వివిధ హోదాల్లో ఉన్న నాయకులు చౌట శ్రీనివాసరావు, అన్నం బాల సుబ్రహ్మణ్యం, జవ్వాజి రామమోహనరావు, దివ్వెల శ్రీనివాసరావు,, పెండ్యాల కాశీ మల్లేశ్వరరావు, నోముల వెంకటరమణ, పోతుగంటి నరసింహారావు, దేవతి శివప్రసాద్, జింకా లోకేశ్వరరావు, బాలనాగు శివ కోటేశ్వరరావు, బచ్చు మనోహర్, కాకరపర్తి సుబ్రహ్మణ్యం, కొత్త శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.సంఘం అధ్యక్షులు కళ్యాణ్ మాట్లాడుతూ మన జాతి కి గాంధి చేసిన సేవలను కొనియాడారు.

# వైఎస్ఆర్ సీ పీ కార్యాలయంలో ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జాతి పిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతి రెడ్డి వేమారెడ్డి హాజరై గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ హనుమంతరావు ఇంచార్జ్ వేమారెడ్డి మాట్లాడుతూ శుక్రవారం మహాత్మా గాంధీ ని స్పందించుకోవడం భారతదేశంలోని ప్రతి ఒక్క పౌరుడికి గర్వకారణం అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానుభావుల్లో మహాత్మా గాంధీ ముందు వరుసలో నిలిచారు. మహాత్మాగాంధీ సౌత్ ఆఫ్రికాలో బాలిస్టర్ చదివే సమయంలో ఒక సంఘటన ఆయనకు భారతీయులను ఆంగ్లేయులు అణచి వేసే పద్ధతి ఆయనను ఫలించి వేసింది. ఆయన స్వదేశానికి తిరిగి వచ్చి ఆంగ్లేయుల పైన స్వాతంత్రం కోసం ఎంతో కృషి చేశారు అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్రం కోసం తమ జీవితాన్ని, ప్రాణాన్ని కూడా త్యాగం చేసిన మహానుభావుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళగిరి పట్టణ అధ్యక్షులు ఆకురాతి రాజేష్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మేకా అంజిరెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ సంయుక్త కార్యదర్శి ఈపూరి ఆదామ్, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి ఫిరోజ్, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చిన్న పోతుల దుర్గారావు, మంగళగిరి నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు భీమవరపు శరన్ కుమార్ రెడ్డి, గుంటూరు జిల్లా దివ్యాంగ విభాగ అధ్యక్షులు బొక్క అగస్టిన్, గుంటూరు జిల్లా ఆక్టివిటీ కార్యదర్శి మల్లవరపు సుధారాణి, మంగళగిరి పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు సంకే సునీత, మంగళగిరి పట్టణ విద్యార్థి విభాగ అధ్యక్షులు కర్రీ ప్రదీప్, మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి ఆర్దల చిన్నారి యాదవ్, మంగళగిరి పట్టణ యువజన విభాగ ఉపాధ్యక్షులు మేకతోటి హర్ష, మంగళగిరి పట్టణ విద్యార్థి విభాగ ఉపాధ్యక్షులు పెంటపల్లి వినయ్, మంగళగిరి మండల వాలంటరీస్ విభాగ అధ్యక్షురాలు నీలిమ, మంగళగిరి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దుర్గా నాయక్, మంగళగిరి మండల కార్యదర్శి షేక్ బాజీ సైదా, నూతక్కి కిరణ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జతపళ్ల విభాగంలో బాపట్ల జిల్లా ఫస్ట్



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని మొర్జంపాడు గ్రామంలో వేంచేస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 70 వ కళ్యాణ మహోత్సవ సందర్భంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలను గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలెం గ్రామానికి చెందిన అత్తోటి శిరీష చౌదరి శివకృష్ణ చౌదరి ఎడ్లజత 3800 అడుగుల దూరంలోకి మొదట బహుమతి 25 వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా మాచవరం మండలం మల్లవోలు గ్రామానికి చెందిన గంట రమ్య నాయుడు ఎడ్ల చేత 3593.1 అడుగుల దూరాన్ని లాగి ద్వితీయ బహుమతి 20 వేల రూపాయలను కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం కావూరి గుం గుం గుంట్ల గ్రామానికి చెందిన మహిళ త్రివేణి నాయుడు ఎడ్ల చెత్త 33 05.11 అడుగుల ద్వారా 15000 కైవసం చేసుకున్నారు పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం గోవిందపురం గ్రామానికి చెందిన గుప్త వెంకాయమ్మ ఎడ్ల జత మూడువేల అడుగుల దూరాన్ని రాగి నాలుగో బహుమతి పదివేల రూపాయలు చేసుకున్నారు గుంటూరు జిల్లా నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామానికి చెందిన నెల్లూరు నరసింహ 22 70 అడుగుల దూరాన్ని లాగి ఐదో బహుమతి ఎనిమిది వేల రూపాయలు కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం అప్పాపురం గ్రామానికి చెందిన నెల్లూరు నరసింహారావు గుంటూరు జిల్లా మంగళగిరి మండలం కూ రగల్లు గ్రామానికి చెందిన దారం శ్రీలత కంబైన్డ్ ఎడ్ల జత 2270 అడుగుల దూరాన్ని లాగి 6000 రూపాయలను కైవసం చేసుకున్నారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం కరాలపాడు గ్రామానికి చెందిన మండేలా అక్కిరెడ్డి ఎడ్ల చేత 20 70.10 అడుగుల దూరం లాగి ఏడవ బహుమతి 5000 రూపాయలను కవచనం చేసుకున్నారు. న్యాయ నిర్ణయతలగా దుగ్గి శ్రీనివాసరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పస్పరచుక సంఘం అధ్యక్షులు ఎల్లం సాంబశివరావు, తంగడ రామకృష్ణారావు కరణం మొర్జంపాడు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్పర్శ లెప్రసీ వ్యాధిపై అవగాహన కార్యక్రమం



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలోని పీహెచ్ సి లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆదేశాలు మేరకు స్పర్శ లెప్రసి పై అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు ఇజాజ్ అబ్దుల్ రహమాన్ పాల్గొని మాట్లాడుతూ ఈ ఏడాది వివక్షతను అంతం చేయడం, గౌరవాన్ని కాపాడడం లక్ష్యంతో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యాధి రోగులను గుర్తించి వెంటనే చికిత్స చేసి అరికట్టవచ్చునని అన్నారు. డిప్యూటీ పారామెడికల్ అధికారి రామచంద్రరావు మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, కనుబొమ్మలు, కనురెప్పలు, వెంట్రుకలు రాలిపోవడం, కనురెప్పలు మూతపడకపోవడం, అరచేతిలో, అరికాళ్ళలో, స్పర్శ కోల్పోవడం తదితర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందవలని తెలిపారు. తదనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వంకదార సుబ్బారావు, సిహెచ్ఓ బి సునీత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి విరాళం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఇస్సాపాలెం లోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం నరసరావు పేట వాస్తవ్యులు యక్కల వెంకటేశ్వర్లు జ్ఞాప కార్థం ధర్మపత్ని సుజాత కుమారుడు అనిల్ కుమార్ ధర్మపత్ని మౌనిక, రెండవ కుమారుడు శ్రీకాంత్ ధర్మపత్ని ఈశ్వరి ఆలయ నిర్మాణం కొరకు రూ. 1,00,116/- రూపాయాల నగదును ఆలయ కార్యనిర్వహణాధికారిని నల్లబోతు మాధవి కి అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లబోతు మాధవి మాట్లాడుతూ ఆలయ పునః నిర్మాణానికి తమ వంతు సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మార్చురీ లో గుర్తు తెలియని మృత దేహం



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :** కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృత దేహం లభ్యమైనట్లు కొత్తపేట పోలీసులు శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ నెల 29వ తేదీ ఊరు, పేరు చిరునామా తెలియని మహిళ (55) గుంటూరు రైల్వే స్టేషన్ సమీపంలో అపస్మారక స్థితిలో పడి ఉండటం గమనించిన స్థానికుల సమాచారం మేరకు ఏ ఎస్ ఐ శ్రీనివాసరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని మృతురాలు వివరాల కోసం చుట్టుపక్కల వారిని విచారించిన ఆచూకీ తెలియకపోవడంతో మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో మృతదేహాన్ని భద్రపరిచినట్లు తెలిపారు. మృతురాలి వివరాలు తెలిసినవారు కొత్తపేట పోలీసులు సంప్రదించి మృత దేహాన్ని తీసుకువెళ్ళవచ్చు అన్నారు. కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నెంబర్ : 8688831320, 08632221815, 9849272293 ల కు సంప్రదించి తీసుకు వెళ్ళ వచ్చునన్నారు.

## గంజాయి కేసులో ఎనిమిది మంది అరెస్టు

### 1.6 కేజీల గంజాయి స్వాధీనం



**తెనాలి మేజర్ న్యూస్ :** గంజాయి విక్రయిస్తున్న, సేవిస్తున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు డిఎస్పి జనార్దన్ రావు తెలిపారు. తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ లో శు క్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి జనార్ధన మాట్లాడుతూ గంజాయి విక్రయిస్తున్న బాపట్ల జిల్లా స్టువర్టుపురం ప్రాంతానికి చెందిన విజయ్, తెనాలి నాజర్ పేటకు చెందిన వడ్లమూడి గోపి, జగడిగుంటపాలెం గ్రామానికి చెందిన శివశంకర్, తెనాలి ప్రాంతానికి చెందిన బసవేశ్వర రావు, జాకీర్ హుస్సేన్, గంజాయి సేవిస్తున్న మరో ముగ్గురు యువకులను రూరల్ మండలం పెదరావూరు గ్రామంలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు తమకు రాబడిన సమాచారం మేరకు పెదరావూరు గ్రామంలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుండి 1600 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. తెనాలి పరిసర ప్రాంతాల్లో గంజాయి అమ్ముట కొనుట, సేవించుట నిషేధించడం జరిగిందని ఎక్కడైనా గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే 100 నెంబర్ కు తెలియపరచాలని కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తెనాలి పరిసర ప్రాంతాలలో సంకల్పం కార్యక్రమం ద్వారా ప్రజలకు విద్యార్థులకు గంజాయి సేవించడం వల్ల జరిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ముద్దాయిలను అరెస్టు చేసిన రూరల్ సీఐ షేక్ నాయబ్ రసూల్, ఎస్ఐ ఆనంద్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్స్ రవి, పోతురాజు, రమేష్, ప్రదీప్ లను డిఎస్పి బి జనార్దన రావు అభినందించారు.

# జగన్ అనుమతి లేకుండా వెలసిన ఫ్లెక్సీలు తొలగించాలి -కాసు మహేష్ రెడ్డి



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ఈ మహా పాపం ఎవరిది అనే టైటిల్తో ఫ్లెక్సీలు వెలిశాయని, ఈ ఫ్లెక్సీ ల గురించి  మున్సిపల్ అధికారులను సంప్రదించగా ఫ్లెక్సీలు వేసేందుకు ఎవరు అనుమతి తీసుకోలేదని తెలిపారు. దీనితో పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న  ఫ్లెక్సీ ని వైసిపి కార్యకర్తలు జరిగిందని విలేకరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. ప్రస్తుత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ఏదైనా ఉంటే మీ ఫోటోలతో మీ పెక్సీలు వేసుకోవచ్చు అని, ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నుండీ ఎటువంటి అనుమతి లేకుండా రాష్ట్రవ్యాప్తంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయటం నేరమని తెలిపారు. ఈ విషయాలపై రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ వేయటం జరిగిందని తెలిపారు. ఎవరైతే ఫ్లెక్సీలు వేశారో వారు స్వచ్ఛందంగా వచ్చి పోలీసుల ఎదుట లొంగిపోవాలని డిమాండ్ చేశారు ఇటువంటి. ఇటువంటి అప్ ప్రజాస్వామిక విధానాలను కూటమిలోనే భాగస్వామ్య పార్ట ఖండించాలని కోరారు. ఈ సమావేశంలో యనమల మురళీధర్ రెడ్డి, చింత సుబ్బారెడ్డి, అల్లు పిచ్చి రెడ్డి, శెట్టిపల్లి పూర్ణ చంద్రరావు, మాధల కిరణ్, వీరభద్రుని రామిరెడ్డి, కొండేటి వెంకట్ రెడ్డి.

# మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలుపరచాలి

**సత్తెనపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎస్ టి యు ధర్నా**



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇరవై నెలలు గడిచినప్పటికీ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఇప్పటికీ అమలుపరచలేదని నిరసన వ్యక్తం చేస్తూ ఎస్టీయూ సత్తెనపల్లి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వెంటనే పీఆర్సీ కమిషన్ నియమించాలని, తక్షణం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డీఏ అరియర్స్ ను విడుదల చేయాలని, నాలుగు డీఏ లను మంజూరు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని నినాదాలు చేశారు.తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ చక్రవర్తి కి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ ఎం సుభాని, ఎస్ టి యు మండల అధ్యక్షులు పాగళ్ల వెంకయ్య, ఆర్థిక కార్యదర్శి కె.బ్రహ్మేంద్ర నాయక్, గౌరవ అధ్యక్షులు ఎం.అప్పారావు, ఎస్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కటారి సురేష్ బాబు, తురకా రాజు, జిల్లా కార్యదర్శి వి నాగరాజు, ఎస్ టి యు పల్నాడు జిల్లా సీపీఎ స్ కన్వీనర్ జెల్ది విజయప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ జానపాటి వెంకటేశ్వరరావు,జిల్లా నాయకులు తూమాటి శరత్ కుమార్,మండల, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జె. హిమబిందు, ఐ జయలక్ష్మి, వై. మాధవి .ఫరున్నీసా, మండల నాయకులు ఏ .నరేంద్ర, కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4

- సమాజానికి కొంత తిరిగి ఇచ్చినప్పుడే నిజమైన సంతృప్తి
- జన్మభూమికి ప్రవాసాంధ్రుల సేవలు స్ఫూర్తిదాయకం
- పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో సంజీవని ప్రాజెక్టు
- పదేళ్లలో గుంటూరు సహా అమరావతి రూపురేఖలు మారతాయి
- గుంటూరు జీజీహెచ్ లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రూ.100 కోట్ల విరాళం సమకూర్చిన గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులకు సీఎం అభినందన



**గుంటూరు, కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఎంత ఎదిగినా జన్మభూమిని మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంపాదించిన దాంట్లో కొంత సమాజసేవకు వినియోగిస్తే వచ్చే తృప్తి మాటల్లో చెప్పలేనిదని సీఎం అన్నారు. గుంటూరు జీజీహెచ్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కానూరి-గుంటూరు మెడికల్ కాలేజీ అలుమ్ని ఆఫ్ నార్త్ అమెరికా మాతా శిశు సంరక్షణ కేంద్ర నిర్మాణం కోసం రూ.100 కోట్ల విరాళాలను సమకూర్చగా... ఎక్విప్మెంట్, ఫర్నిచర్ కోసం రూ. 27 కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... 'సమాజంలో ఇంకా మంచి మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా నలభై, యాభై ఏళ్ల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడినవాళ్లు జన్మభూమిని మర్చిపోతారు. కానీ మీరంతా చదువుకున్న కాలేజీని గుర్తు పెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థ ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్నారు. అందుకు మీ అందర్నీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో పాటు భవిష్యత్ లో దాని నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం గొప్ప విషయం. మనతో పాటు సమాజం కూడా బాగుండాలన్నదే మన సంస్కృతి. ఇప్పటి వరకూ పాఠశాలలకు, ఆస్పత్రులకు, దేవాలయాలకు, సత్రాలకు, ఆట స్థలాలకు ఎంతోమంది దాతలు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చారు. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలు మరే దేశంలోనూ కనిపించవు. అమెరికాలోనైతే 18 ఏళ్లకే పిల్లలు బయటకు వెళ్లి స్వతంత్రంగా జీవిస్తారు. కానీ మనదేశంలో పిల్లలు ఎంత పెద్దవారైనా జీవితాంతం వారిని తల్లిదండ్రులు కనిపెట్టుకునే ఉంటారు. 1995లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మెడిసిన్ చేసిన ఎంతోమంది అమెరికా వెళ్లేవాళ్లు. ఇది చూసి చాలామంది నాతో..బ్రెయిన్ డ్రెయిన్ అవుతోందన్నారు. రాబోయే రోజుల్లో బ్రెయిన్ గెయిన్ అవుతుందని వారికి చెప్పాను అని ముఖ్యమంత్రి అన్నారు.

## పేదల అభ్యున్నతి కోసం పీ4

నేను జన్మభూమి కార్యక్రమానికి పిలుపునిచ్చినప్పుడు ఎంతోమంది ప్రవాసాంధ్రులు తాము పుట్టి పెరిగిన ఊరికి సాయం చేసేందుకు ముందుకొచ్చారు. మనందరం గ్రామీణ ప్రాంతాల్లో చిన్న కుటుంబాల్లో పుట్టినవారమే. అవకాశాలు అందిపుచ్చుకుని అంచెలంచెలుగా ఎదిగాం. రహదారులు, ఎయిర్ పోర్టులు, విద్యుత్ రంగంలో వేగవంతమైన అభివృద్ధికి పీ4 మోడల్ సరైందని కేంద్రం భావిస్తోంది. అయితే ధనిక, పేదల మధ్య వ్యత్యాసాలు పెరిగిపోతున్నాయి. నేను అందుకే పేదల అభ్యున్నతి కోసం పీ4 తీసుకొచ్చాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయి. చదువు అనేది గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలామ్ ఆర్థిక సాయంతోనే అత్యున్నత స్థాయికి ఎదిగారు. పీ4 కార్యక్రమం లక్ష్య సాధనలో 50 శాతం రీచ్ అయ్యాం. 10 లక్షల 42 వేల మందిని లక్షా 2 వేల మంది దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

## దాతృత్వం గొప్పది

'గుంటూరు మెడికల్ కాలేజీలో చదివిన వారిలో 8 మందికి పద్మశ్రీలు రావడం గొప్ప విషయం. మన రాష్ట్రంలో ఆంధ్రా మెడికల్ కాలేజీ తర్వాత ఏర్పాటైన రెండవది గుంటూరు మెడికల్ కాలేజీనే. జీజీహెచ్ లో మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని 2,69,245 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 5 అంతస్తుల్లో ఏర్పాటు చేశారు. మొత్తంగా 600 బెడ్లు ఈ బ్లాకులో ఉన్నాయి. ప్రసూతి విభాగం 300 బెడ్లు, పిడీయాట్రిక్స్ విభాగంలో 200 బెడ్లు, ఇక చీ×జఖ, ూ×జఖ, ూ×జఖ వంటి విభాగాల్లో మిగిలిన బెడ్లు ఉన్నాయి. నిర్మాణం కోసం డాక్టర్ గవిని ఉమాదేవి రూ.22 కోట్లు, నళిని-వెంకట్ తేళ్ల రూ.8 కోట్లు, వాసిరెడ్డి రమాదేవి-కొండ్రగుంట వెంకట్రావు రూ. 4.32 కోట్లు, మొవ్వ వేదవతి-వెంకటేశ్వరరావు రూ. 4.04 కోట్లు, డాక్టర్ తేలికిచర్ల-గుడిమెడ కుటుంబాలు రూ. 3.60 కోట్లు, డాక్టర్ లక్ష్మీ-చౌదరి గంగ రూ.3.40 కోట్లు, బీనా నూతక్కి-గోపాలరావు రూ.3.20 కోట్లు ఇచ్చారు. పూర్వ విద్యార్థులు ఈ బ్లాక్ నిర్మాణంతో పాటు... గతంలో రూ.35 కోట్లను వెచ్చించి ఆడిటోరియం నిర్మించారు తులసీ సీడ్స్ సహా పలువురు దాతలు ముందుకొచ్చారు. గుంటూరు ఎంపీ , కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకూ విరాళాలు సేకరించి పనులు పూర్తి చేస్తున్నారు. నాట్కో కూడా 2017-18లో రూ. 47 కోట్లు , ఈ ఏడాది రూ.18 కోట్లు, క్యాన్సర్ చికిత్సకు రూ. 18 కోట్లు, ఇతరత్రా అవసరాలకు రూ. 12 కోట్లు ఖర్చు చేశారు. అలాగే గుంటూరులో మిలీనియమ్ బ్లాక్ కోసం రూ. 16 కోట్లు, విశాఖ ఏయూ మెడికల్ కాలేజీ బ్లాక్ నిర్మాణం కోసం రూ. 60 కోట్లు, కాకినాడ ఆస్పత్రికి రూ. 40 కోట్లు, కర్నూలు మెడికల్ కాలేజీకి రూ, 20 కోట్లు ఖర్చు చేయడం అభినందనీయం.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## మేటి నగరంగా అమరావతి

అమరావతి నూతన గ్రీన్ ఫీల్డ్ నగరంగా అవతరిస్తోందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సర్వేలో స్పష్టం చేసింది. ప్రధాని మోదీ నాయకత్వంలో 2038 నాటికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం తయారవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో మనం ముందుకెళ్తున్నాం. రాజధానికి అంత భూమి ఎందుకు, 100 ఎకరాల్లో సచివాలయం కట్టేస్తే చాలని ఎంతోమంది అన్నారు. కానీ జాతికి గుర్తింపు లభించాలన్నా, అన్ని ప్రాంతాలతో సమానంగా మనం ఉండాలన్నా అభివృద్ధి చెందాలి. కర్ణాటక రాష్ట్రానికి బెంగుళూరు, తమిళనాడుకు చెన్నై , తెలంగాణకు హైదరాబాద్ నగరాలున్నాయి. మనం అమరావతిని చిన్న నగరంగా వదిలేస్తే ఆర్థిక వ్యవస్థలో వెనకబడతాం. అందుకే హైదరాబాద్ కంటే మెరుగైన నగరం కట్టాలని నిర్ణయించాం. ఈ 30 ఏళ్లలో ప్రపంచంలో ఎంతో అభివృద్ధి జరిగింది. టెక్నాలజీలో పెను మార్పులు వచ్చాయి. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంది... మరి ఇండియాలో ఏముందని అడిగే వారికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఉందన్నదే మన సమాధానం. ఆనాడు సైబరాబాద్ నిర్మించాం. నేడు క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు ఇళ్లలో కరెంటే ఉండేది కాదు ఇప్పుడు ఇంటిపైనే కరెంటు తయారు చేసుకుంటున్నాం. 1999లో నాటి అసెంబ్లీలో కరెంటు గురించే గంటల కొద్దీ చర్చలు జరిగేవి. అప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. విద్యుత్ రంగంలో మన దేశం నెంబర్ వన్ గా ఉండటం గర్వకారణం. అమెరికాలో కూడా నాలుగు గ్రిడ్ లు ఉండగా... ప్రపంచంలో సింగిల్ పవర్ గ్రిడ్ ఉండే ఏకైక దేశం మనదే. సోలార్ విండ్ పంపుడ్ స్టోరేజీకి శ్రీకారం చుడుతున్నాం. ఇంకో పదేళ్లలో గుంటూరు సహా అమరావతి ప్రాంత రూపురేఖలు ఎలా మారతాయో మీరే చూస్తారు. గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వస్తుంది. రెన్యువబుల్ ఎనర్జీ ఉంటుంది. పొల్యూషన్ మాటే వినపడదు. 1995లో ఐటీని , 2000లో బయో టెక్నాలజీని ప్రమోట్ చేశాము. ఆనాడు జినోమ్ వ్యాలీకి భూములిచ్చి ప్రోత్సహించగా ఆ తర్వాత కాలంలో భారత్ బయోటెక్ కొవిడ్ వ్యాక్సిన్ అక్కడి నుంచే తయారు చేసిందని సీఎం అన్నారు.

## రాష్ట్రమంతటా సంజీవని

టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చి నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించే లక్ష్యంతో సంజీవని ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసేలా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టు అయింది. త్వరలో రాష్ట్రమంతటా విస్తరించి రోల్ మోడల్ గా మారుస్తాం. కుప్పంలో 70 వేల మందికి క్లినికల్ టెస్టులు చేశాం. 2026లో డిజిటల్ హెల్త్ రికార్డులు చేయడమే కాకుండా 72 లక్షలమంది రోగుల డేటా తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తున్నాం. నేడు కార్పొరేట్ ఆస్పత్రులు ఫైవ్ స్టార్ హోటళ్లను మించిపోతున్నాయి. రోగి చికిత్స ఖర్చు కంటే రూమ్ ఖర్చే ఎక్కువవుతోంది . త్వరలో ఎయిర్ అంబులెన్స్ లు వస్తున్నాయి. 2026లో డ్రోన్ అంబులెన్స్ తీసుకురావాలని అనుకుంటున్నాం. ప్రవాసాంధ్రులు అమెరికా నుంచి వర్చువల్ గా లేక ఇక్కడికి వచ్చినప్పుడు కానీ పేషెంట్లకు ట్రీట్ మెంట్ చేసి, మెరుగైన వైద్య సేవలకు తగిన సూచనలు చేయాలని సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్ సహా పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# సుప్రీం లోకల్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించిన తమిళనాడు అధికారులు





**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** తమిళనాడుకు రాష్ట్రానికి చెందిన రూరల్ డెవలప్మెంట్, పంచాయతీరాజ్ శాఖకు చెందిన చెందిన ఆరుగురు జిల్లా పంచాయతీ అధికారులు, పలువురు బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్లు, డిప్యూటీ బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్లు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీలకు సత్తెనపల్లి మండల పరిధిలోని నందిగామలోని సుప్రీం లోకల్ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించారు. ఎక్స్పోజర్ విసిట్ లో భాగంగా వీరందరూ సత్తెనపల్లి మండలంలోని నందిగామ సుప్రీం ఎల్టిసిని సందర్శించారు. స్థానిక లోకల్ ట్రైనింగ్ సెంటర్లో జరుగుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ కు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామానికి చెందిన హరిత రాయబారులతో కలిసి గ్రామంలో తడి చెత్త మరియు పొడి చెత్త సేకరణ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. తమిళనాడుకు చెందిన ఈ అధికారులకు ఇన్చార్జి ఎంపీడీవో టి శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో సుధారాణి, నందిగామ పంచాయతీ కార్యదర్శులు కుంభ వెంకటేశ్వర్లు, చిలువూరి కృష్ణ ప్రసాద్, భట్లూరు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, ఫణిదం పంచాయతీ కార్యదర్శి షేక్ అజీజుర్ రెహామాన్, బృగుబండ పంచాయతీ కార్యదర్శి కాసిమాల రాజేష్ లు స్థానిక చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో జరుగుతున్న అన్ని కార్యక్రమాల గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది. అసిస్టు ట్రైనర్ చెంబేటి బోల్లయ్య కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రామ ఆరోగ్య దర్శిని పై అవగాహన

ఫిబ్రవరి నెల 5వ తేదీ నుంచి జరగనున్న గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పీహెచ్ వైద్యులు డాక్టర్ గౌతమి తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శని కార్యక్రమం పై మండల అధికారులు,, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, సిహెచ్వోలు, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. డాక్టర్ పి గౌతమి ఆరోగ్య దర్శని కార్యక్రమంలో చేయవలసినటువంటి అన్ని విషయాల గురించి వివరంగా తెలియజేసినారు.